Regd No. N. 45 / M. 3813

ప్రతి సోమ, గురువారము వెలువడు జాతీయ పత్రిక
సంపుటము ౧౬
సంచిక ౭౭

విడిపత్రిక ఒక అణా

హైదరాబాదు దక్కను
శా. శ. ౧౮౬౪
చిత్రభానుసం॥ర
చైత్ర శు॥ ౬
సోమవారము
౧౯-౩-౧౯౪౨

గోలకొండపత్రిక

బర్మాలో యుద్ధము

ఐరావతి చమురుగనులకై జపాను సేన యాత్ర

ఈమార్చినెల ౧౬వ తేది మొదలుకొని ౧౮వ తేదివరకు (రెండు తేదులనుకలుపుకొని) వివిధ యుద్ధరంగములనుగురించి వెలువడిన వార్తలివి [illegible]

బర్మాలో యుద్ధము

[illegible]

చైనాలో యుద్ధము

[illegible]

హిట్లరు ఉపన్యాసము

[illegible]

బర్మాకు సంబంధించినది

[illegible]

భారత దేశరక్షణ
శాసనపు దుర్వినియోగము

[illegible]

మదరాసు ప్రభుత్వాజ్ఞ

[illegible] "హిందు" పత్రిక తెలిపినది.

[illegible]

నరేంద్రులకు వైస్రాయి గారి ఉపన్యాసము

వైస్రాయిగారు మార్చి ౧౭వ తేదిన నరేంద్రమండలి వార్షిక సమావేశమునందు ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి:-

"విశంస్థానాధీశుడైనను పదవీకాలములోనున్నపుడు స్థాపించిన మంచి పరిపాలనపద్ధతులను ఆ యన రాజ్యమునకు వచ్చి పరిపాలనచేయు కొందరోజులలోకూడ నిలిచియుండునట్లు రక్షించుటకై ఉద్దేశించిన ఒక పద్ధతిని గురించి నేను ఆలోచించుచుంటిని. నిర్ధారణగాఉక విధానమును ఇంతవరకు ఏర్పరచలేము. అయినను సంస్థానవ్యవహారము లన్నియు ఒక మంత్రిమండలిచే జరుపబడునట్లును ఆమండలి సమావేశములకు సంస్థానాధీశుడు సాధారణముగ అధ్యక్షత వహించుచున్నట్లును, ఆ మండలిసిఫారసులను ఆ సంస్థానాధీశుడు గట్టి కారణము లేకుండ ఆలక్ష్యము చేయుటగాని ఉల్లంఘించుటగాని వీలులేకుండునట్లును ఒక రాజ్యాంగము ఏర్పరచుటవల్ల ఉద్దేశ్యము తీరవచ్చునని ప్రస్తుతమునకు నిర్ణయమునకు వచ్చినాను-సంస్థానాధీశులకు చాలచిన్న తనములో సంక్రమించు అధికారములును, బాధ్యతలును చాల గొప్పవి, ఎక్కువగానుండును, వారు ఆడుగుపెట్టినపుడు ఎన్ని యోగుంటలు అడ్డుపడుచుండును- అందువల్ల సంస్థానముల క్షేమమును హృదయములోనుంచుకొన్న ఎవనికిగాని నేను చెప్పినపద్ధతి ఆక్షేపణగాదు- ఈపద్ధతి చిన్న సంస్థానాధీశులకు రాజ్యవ్యవహారములను సరియైనపద్ధతిలో పరిష్కరించుకొనుట ఉద్దేశించబడినది.

"కేవలము ఎన్నిపక్షములున్నను ఉద్యోగుల జీతములను, సంస్థానాధీశుల సొంతఖర్చులను సంబంధించినవిషయమువ్వను మీరాలోచించుచునే యున్నందుకు నాకు సంతోషముగానున్నది. రాజ్యాదాయములో ప్రభువు యొక్కయు వారికుటుంబముయొక్కయు సొంతఉపయోగమునకై ఎంత ప్రతియేటఖర్చు ఒప్పుకొనుటకుంచిది, సంస్థానాధీశుని సొంతఖర్చుఅనుదానిలో ఏవేవి చేర్చుటన్యాయము-అను ప్రశ్నలు చాలా చిక్కైనవిగానున్నితము లైనవి. అట్టివిభజనలను చేయుటకెనక్కు సామాన్యసిద్ధాంతమును ఈనరేంద్రమండలివారు ౧౯౩౯వ సంవత్సరమందు సమావేశములో అమోదించినారు. అపుడు బికనీరుమహారాజాగారు ప్రతిపాదించినతీర్మానముపై పూర్తిగాచర్చచేసిన తరువాతనే అట్లుజరిగెను. కాని తర్వాతఅనుభవమువల్ల సిద్ధాంతమునుఆచరణచేయుట ఎంతకష్టమో తెలిసినది. అయినను మనుష్యుడు ధైర్యముతోను, పట్టుదలతోను, నిర్ణయముచేయవలెను. ఆ ప్రయత్నములవల్ల సంస్థానాధీశులందరికి సమ్మతమై నేనుగాని వారికి వ్యతిరేకించేవారుగాని ఈమండలి వారికిని అతర్వాతవిడివిడిగా సంస్థానాలను అమోదించవలసినదని ధైర్యముతో సిఫారసు చేయుటకు తగినఒకవిధానము ఏర్పడునో అది ఎంతోగొప్పవిషయమగును. కాబట్టి ఈవిషయములో మీరుపట్టుదలతో పనిచేతురనియు ఇంత ముఖ్యవిషయములో ఒకరోకమునిర్ణయమునకు రాకుండ ఉండకుండుటకై నరేంద్రమండలి స్థాయిసంఘమువారును ఛాన్సెలరుగారును యిపుడు తలలో చపలలో పడటిపెట్టకురాగానే విషయమంతయు వా

గోపాలక్ దేశభక్తుడు

గాంధిమహాత్ముని అభిప్రాయము

గాంధిమహాత్ముడు ఈక్రింది అభిప్రాయమును ప్రకటించినారు:-

"గోపాలకానందియార్ దేశభక్తుడగు యువకుడు, అతను అనుమానాస్పదమైన కారణములచే కొంతకాలము జైలులో ఉండి ముఖ్యమైన నేరములో మలబారులో ఒకసభయందు జనులను ఒకపోలీసుపటేల్ను చంపుట కై పురికొల్పినట్లు అతనిపై నేరము మోపబడెను. అతనిని ఉరితీయవలసినదని కోర్టువారు శిక్షవిధించిరి- మదరాసు హైకోర్టువారు అతనిని ఉరితీసివేయుటకు అజ్ఞనిచ్చినారు- ఉన్న సాక్ష్యమునుబట్టి అతనికి శిక్ష తగ్గించదగినదని యుండునని తెలుస్తున్నది-అయితే ప్రభుత్వమువారు దయదలచి తగ్గించుటకు అవకాశము కలదు. ఉదాహరణము- ఇది కావలెనన్నచేసిన హత్యాకాండలోనిది కాదు- అధికసంఖ్యలో హత్యలు జరుగుచుండవాటినివిచారించుటకు ఏ న్యాయస్థానమునకు గాని అధికారము లేనిరోజులివి, ఎంత అసమంజసమైనను ద్వేషము మనసులోనికి రాకుండుటకై ఒక యువకుని ఉరికంబము నకుపంపించుట హాస్యాస్పదము. కాబట్టి ప్రజాభిప్రాయము తెలుసుకుని, ప్రతికూలము శిక్షఅమలుజరుగకుండ ఆపివేయించబడునట్లు చేయుటకై ప్రయత్నించుచుండుట నాకు సంతోషమును కలిగించినది. ప్రభుత్వము ప్రజల అభిప్రాయమునువినునా?"

క్రిప్సుగారు ఇండియాకు బయలుదేరినారు

సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు ఇండియాకు పోవుటకై ఇంగ్లాండునుండి బయలుదేరినట్లు మార్చి౧౪వతారీకునాటి మాటసువార్తలోనున్నది.

రాజకీయ పలపారుదారునికి నమ్మకముగా తెలియదని మేము నమ్ముచున్నాము.

"మనకద్దక్రిప్సు బ్రిటిషుప్రభుత్వముయొక్క పూర్ణవిశ్వాసమును పొంది, వారలకు బయలుగా వారలు ఒప్పుకొనినట్టి తీర్మానములకు అవసరమైనంత అమోదమును సంపాదించుటకు యత్నించగలందులకై ఒకమంత్రి వచ్చుచున్నాడు- సర్ స్టాఫర్డు క్రిప్సు గారు భారతదేశమునకు విమ్మదగిన న్యాయబుద్ధిగలవిశ్వాసపాత్రులు. వారిదివరకే ఒకదూరదేశములో ఒక ముఖ్యమైనపనిని విజయముతో నెరవేర్చియున్న ట్రిబిటీకాలి దుర్గాక్రమణచేయువారలను నిర్మూలించుటకు వారుమహోత్సాహముతోనున్నారు- మీయభిప్రాయములను వారికి తెలియజేయగలరు- వాటిని వారు సంపూర్ణముగా ఆదరించగలరని మీరునమ్మియుండవచ్చును. మీరు వారికిశ్రేయస్సుతో సాగతముత్తురనియు వారిపై మోపబడినపెద్ద బాధ్యతలను వారు నెరవేర్చుటయందు మీరు సంపూర్ణశ్రద్ధతో సహకారము చేయగలరనియు నేను నమ్మియుండవచ్చునని మా తెలియగలను. ఎందుకనగా, ఈక్లిష్టమైన పరీక్షాసమయమునుండి భారతదేశసమస్యను విజయవంతముగనట్లు పరిష్కరించవలసినదని మా అందరిపైననున్నట్లే మీ సంస్థానాలమీద కూడ ఉన్నది."

నాజీల పద్ధతి

"వారోక చిన్నవ్యక్తి...." అను శీర్షికగల ఒక వ్యాసముగా పోయిన సర్వ గ్రంథాలలో గిరవేడిన హైదరాబాదు (దక్కన్) రేడియో స్టేషను లో చదివివినిపించినారు. అందు వారి సొంతవారలు జర్మనులను ఏవిధముగ చెప్పినమాటవినునట్లు శిక్షణచేయుచున్నారో చెప్పబడినది. ఆశారీఫీసుయొక్క మూలసూత్రము ఇది "ఒకపిండ్లవయస్సుగల ఒకశిశువు నావకిచ్చినచో ఆశిశువు ఇకఆజన్మాంతము నాశిశువుగానే యుండగలదు"! పరిపాలన యందువారి స్త్రీలనిషిద్దిష్టలనుకొనుటమాత్రమే స్త్రీపురుషులకు స్వజన్మభూమి వారలైపుట్టిన పిల్లలు ఆరోగ్యము కలిగియుండునట్లు జరుగవలెను. ఆపిల్లలు సక్రమ వివాహములవల్ల పుట్టినవారా అనే ఆక్షేపణ రాదట అట్టిపిల్లలు ప్రభుత్వమువారి సొత్తు-ఆపిల్లలకు వారి పార్టీభావములను నూరిపోసెదరు. అతడు ఆ భావములలో పెరుగును. సొంతఆలోచనలను చేయనీయరు. అందువల్లనే నాజీ యువకులు బుద్ధిహీనులౌతున్నారు. ప్రశ్నకు తావు లేదు- తన సొంతచెప్పినదానిని ఒప్పుకొనుట తనవిధి అనుభావము కలిగియున్నారు. నాజీలు మతస్వాతంత్ర్యమును అంగీకరించరు. తన ప్రజలగౌరవముకొరకై పోగడుచున్న సైనికుని యొక్క గౌరవమునకంటె జర్మనులకు గొప్ప మతమైనది-

శత్రువును ప్రతిఘటించి పోరాడనిచో మనకును అట్టిదుర్గతి రాకపోగలదు. అందువల్ల మనము శత్రువునెదిరించి విజయముగాంచవలెను-

నెల్లూరుహిందువుల హక్కుల అమలు పోలీసుకాల్పులు

మొన్న ఉగాది నాడు నెల్లూరిలో వేదగిరిలక్ష్మీనరసింహస్వామి ఊరేగింపును మూలపేటనుండి నవాబుపేటకంచెలతోట వరకు ఊరేగింపుతో తీసికొనిపోయిరి. పోలీసువారలు రక్షణకై నియుక్తులైయుండిరి. ఊరేగింపు పోలీసుస్టేషనుదగ్గర చేరినప్పటికి ఊరేగింపులోనివారలపై సోడాసీసాలు, యాసిడ్సీసాలు విసరబడినవి, అందుచేత అందరికి గాయములైనవి. కొందరు గాంధీభక్తులవద్దకు వచ్చినపుడు పోలీసులపై రాళ్లుపడగా పోలీసులు తుపాకులు పేల్చిరి. ఒక ముసల్మాను బాలుడుమరణించెను- అయిదుగురు ముసల్మానులకు తుపాకితో గాయాలయ్యెను. గాయములైనవారలను ఆస్పత్రిలో చేర్చిరి. తర్వాతఊరేగింపు శాంతముగా జరిగిపోయెను.

మ. హ. వ. నిజాం స్టేటు రైల్వే

నోటీసు

హైదరాబాదు బి. జి. వాడి సెక్షనులో బేగంపేట-సఫ్ దార్ నగరంల మధ్యనున్న ఫతేనగర్ (నైజాం) స్టేషను అన్నిరకముల రాకపోకల వ్యాపారమునకు 20 మార్చి 1942నుండి లోకల్ బుక్కింగుకొరకును, 1 ఏప్రిల్ 1942నుండి త్రూబుక్కింగుకొరకుగూడాను తెరువబడును.

ఆదే తేదినుండి అదే సెక్షనులో బేగంపేట లింగంపల్లి స్టేషన్ల మధ్యనున్న సఫ్ దార్ నగర్ స్టేషను, లోకల్ గాను త్రూగాను, అన్నిరకముల రాకపోకల వ్యాపారములకు మూసివేయబడును.

చీఫ్ కమర్షియల్ మేనేజరు

మెదకు జిల్లాలోని సదాశివపేటలో ఆర్యసమాజము

(స్వవి)

౨-౩-౧౯౪౨ వ తేదీన ఉదయం గం౹౮ లకు ప్రభాత్ ఫేరీ తర్వాత సమాజభవనములో బృహద్యజ్ఞము జరుపబడెను. తదనంతరము గం౹౯లకు సమాజములోని ఊరేగింపులో పాల్గొనుటకు జనసముదాయము వచ్చెను. అప్పుడే ఎల్లకృహడి గతవర్ష ప్రకారం శస్త్రయుక్తముగ ఊరేగింపు చేసిరి. ఊరేగింపులో జనసంఖ్య రెండువందలకు మించియుండెను. ఈశ్వరభజనలు పాడుచు ఎప్పటివలెనన్ని వీధులుతిరిగి అచ్చటచ్చట మహోపదేశములు, అత్యాచారములు తీయుటకు ప్రబోధములుచేయుచు శాంతముగా సమాజభవనమునకు చేరిరి. తర్వాత అందరికి ధన్యవాదము లందజేసిరి. శాంతిపాఠముతో సహా అందరు జైకారములుచేయుచు స్వస్థానములకు వెళ్లిరి. సాయంత్రము ౭౹ గంటలకు సభ గావింపబడెను. శరభప్ప ధూ.పూ.మ-చిట్టప్పగారిని సభాపతిగా ఎన్నుకొనిరి. అందు కుమారి శ్రీ ఈశ్వరమ్మ మొదలగువారు భజనలు పాడిరి. తర్వాత హోలీపర్వసంబంధములగూర్చి సంభాషణలు చేయబడెను. శాంతిపాఠముతో సహా జైజై కారములుచేయుచు సభవిసర్జింపబడెను.

పద్మశాలి యువజన సంఘము

పద్మశాలియువజనసంఘమువారు ఎప్పటట్లు హోలీఊరేగింపు శాంతముగ తీసిరి.

లింగాయతుసమాజమువారు ౩-౩-౪౨ నాడు పగలు ౧౧ గంటలకు బసవేశ్వరదేవాలయములో శివచ్ఛేకిఊరేగింపుతీసిరి. అందు చిప్పరివాడ్లభజనమండలిగూడయుండెను. భజనలువచనములుచదువుచు ఎప్పటట్లు శాంతంగ ఊరేగింపుతీయబడెను. సంఖ్యనుమారు రెండు వందలుయుండెను.

శ్రీ మాజీ పండిత మానిక్ మహా ఉపదేశక్ శివచంద్రజీ గారు హుమ్నాబాద హోలీఊరేగింపులో మహాన్మృతీయులచేచంపబడినందున ఆర్యసమాజభవనములో ఉ ౩-౪ వ నాటి రాత్రిగాగంటలకు సత్సంగములో శోకసభ గావింపజేసి శోకతీర్మానము చేసిరి.

అన్నవస్త్రదానము

(ఒవి) రేమనూరు ౨-౪-౧౯౪౨

మా గ్రామము మధిరతాలూకాలో చేరినది. ఇచ్చటిపెద్దరైతులు మరియు విద్యాభివృద్ధిని గూర్చి పాటుబడు ప్రస్తుతం ఖమ్మంమెట్టులో వుంటూవున్నవారగు శ్రీయుత కొమ్మి వేసిరెడ్డి చౌదరిగారి పుత్రులైన శ్రీ ప్రకాశరావు గారి వివాహము వైభవముగ జరిగెను.

వేమ్మప్రకాశరావుగారువచ్చి తమ వివాహ సంబంధమునువిందుగా బీదలకు సుమారు ౯౦౦ మందికి లాడూలతో భోజనముపెట్టించి ౧౦౦ లు విలువగలధోవతులు కండువాలు పంచిపెట్టిరి. స్థానిక పాఠశాలపిల్లలకు పుస్తకములు, కలములు, పెన్సిళ్లు,బలపాలు పంచిపెట్టిరి.

జిల్లా వార్తలు

మైకము వలన మరణము

(ఓ.వి) మహబూబునగరం ౭-౪-౧౯౪౨.

మహబూబునగరు జిల్లాలో దేవరకద్ర రోడ్డుపై మిరాకపేటకి సమీపముగా కల్లంగడి గలదు. ఒక ముసలిది కల్లుత్రాగి చేతిలో ముంతను పట్టుకొని రోడ్డుపై వచ్చుచుండెను. ఇంతలోనే దేవరకద్రనుండి బస్సు గ్రామములోకివచ్చుచుండెను. బస్సుడ్రైవరు ఎన్నిసార్లు హారనుఇచ్చినను ఆముసలిది జరుగలేదు. బస్సుకు బ్రేకువేసినా తెచ్చినను డ్రైవరుబస్సునుఆపలేకపోయినాడు. ఆముసలిది ముందుచెనుక జరుగుటలో సేవున్నది కాని బస్సుటక్కరునుండి తప్పుకున్నదికాదు. తలకుదెబ్బతగిలినది. ప్రాణము వదలినది.

ఆయుర్వేద సంఘము

ఈజిల్లాలో నిజాంఆయుర్వేదశాఖ ఏర్పాటుచేసి పి. వేంకటనారాయణ కార్యదర్శిత్వమున రెండుసంవత్సరములుసాగెను. ద్వితీయ వార్షికోత్సవానంతరము ఈసంఘ చర్యలేమి తెలియలేదు. వార్షికోత్సవ మేలలో అడుగంటింది.

బాలికా పాఠశాల

మహబూబునగరములో మాధ్యమిక బాలికాపాఠశాల మార్కెటుకుసమీపముగా ఓరుమలవాళ స్వామిగుట్టసమీపముగా ఏర్పాటుచేసియున్నారు. ఈతేపవికాలములో చిన్న తరగతుల చిన్న చిన్న బాలికలు అంతదూరముపోవుటకష్టము. చాలా బాలికలకు బండ్లుఏర్పాటులేవు. కాని కొందరి బాలికలకు బండ్లుఏర్పాటున్నవి వారు బండ్లలోపోగొనిని వి గాయాసంగాకపోవుచు. బాలికలు మైలుదూరముగలపాఠశాలకు ఈవేసవియెండలలోవీధిగా నడచిపోగలరు, పాఠశాలమూరినుండివచ్చు బాలికలకు ఈబడి కలిసమిరెండుమైళ్లదూరమగుటను విద్యాసౌకర్యము కలిగించి, పాఠశాలను గ్రామము మధ్యలోనుంచవలయును. అప్పుడు బాలికలరాకపోకలలో ఏలాటికటంకముండదు. విద్యార్థినుల సంఖ్యకూడ హెచ్చును. పూర్వఫ్రుబడికి పోవుటయే

ఓరుగల్లు ఆంధ్రజనసంఘము

(ఒ.వి.) హన్మకొండ ౧౧-౩-౧౯౪౨

ది ౨౩-౨-౧౯౪౨ నాడు జరిగిన ఓరుగల్లు ఆంధ్రజనసంఘ కార్యకారిణీసమావేశములో మ-రా-గురురావుకేలుగారు జిల్లాసంఘఅధ్యక్షులుగాఎన్నుకోబడిరి. వారుతమకొసంగిన అధికారానుసారము మ-రా-పటేలు పూర్వ్వపరాశరావుకేలుగారిని ఉపాధ్యక్షులుగను కవులూరు సత్యనారాయణరావుకేలును కార్యదర్శిగను ఎన్నుకొనిరి.

ఓరుగల్లుతాలూకాలో నవమాంధ్రమహాసభ జరుగునున్నది. అట్టిమహాసభకుడెలిగేట్లను ఎన్నుకొనుటకును మరియు ఓరుగల్లుజిల్లాసంఘ ఎన్నికలు క్రొత్తనిబంధనప్రకారము జరుపుటకు ది ౧౩-౩-౧౯౪౨ శుక్రవారంపగలు నాలుగు గంటలకు మహబూబుబాదు(పూనుకోట)లో కొమరగిరివెంకటేశ్వరరావుగారి భవనమున కార్యకర్తలసభ జరుగగలదు. కావున ఓరుగల్లుజిల్లాయందు తాలూకాకార్యకర్తలందరు సకాలమునకు విచ్చేయగలరని ప్రార్థన.

బాలికలకు చాలాయిబ్బందిగావుండెను. ప్రస్తుతములో పాఠశాల ఇంకా దూరముఅగుటచే నడుచలేక బాలికలు ఆయాసపడుచున్నారు.

మురికి కాలువలు

మహబూబునగరంలో ఒసమానమునకుపూర్వ్వము క్రొత్తడ్రైనేజికొరకు మంజూరీవచ్చినది. పనికూడా ఆరంభంఅయివున్నది. వీధులవిశాలమునకై కాలువలమీదనుండు ఆరుగులేకాక బండ్లమైతము వచ్చుటకు వీలులేనిసందులలోకూడ అరుగులుతీసివేసినారు. కొందరిఅరుగులు హానుసంపొంది నిర్మాణముచేసినవిఫున్నవి. మరికొన్ని హానుసంలేకుండానే, ప్రజలుతమసౌకర్యార్థమైకట్టుకున్నారు. ఈ స్వామనహమోద్ధకాక చిన్నవీధులలోమైతము అరుగులతీసివేయబడుచున్నవి. కొన్నివీధులలో అవేమి చిత్రమో అరుగులనుకదలిచేవినారు. ఒకరింటిఅరుగుపోవుట మరొకరిఅరుగుపోకుండుటకు కారణమేమో అధికారులు విచారించుకొనగలరు. నాలాలుకూడ ఒకేచక్కనైనవైకట్టబడుటలేదు. ఇప్పుడు క్రొత్తకాలువలనిర్మాణములో చాలాకష్టమగుచున్నది.

ఆర్యసమాజము

ఇక్కడి ఆర్యసమాజమందిరములో మొన్న సత్సంగము జరుపబడెను. ప్రభావి, కోశాధిపతిగార్లు కొందరుసభ్యులుమాత్రముండిరి. విద్యార్థులు, దర్జీవారు, తదితరులుసభ్యులుగాలేరూడ సమాజములోచేరియు హాజరుమునుగాని సత్సంగముగానివచ్చిపాల్గొనకుండుటమాద చాలా చిన్నగావున్నది. ఈసమాజము స్థాపించి ఓకసంవత్సరము కావచ్చెను. ఏమాత్రము వృద్ధిపొందలేదు. ఆర్యప్రచారకుడుగూడ నేమిలేపు అగుపడుటలేదు.

చందాదారులకు మనవి

మా చందాదారులు జాబులు వ్రాయునప్పుడు చందానెంబరు తెలుపుటలేదు, దయచేసి జాబువెంట తమచందానెంబరు తెలుపగలరు.

మేనేజరు, గోలకొండపత్రిక

కల్లు త్రాగిన డ్రైవరువల్ల ప్రాణాపాయము

[ఓ-వి.] చిలకగూడ – ఆర్డి వెహుస్టన్ ౬-౩-౧౯౪౨ సోమవారము సాయంత్రము దాదాపు అయిదు గంటలకు యాదగిరిగుట్టనుండి సికింద్రాబాదకు పోవునది ఒక ఖాస్గీమోటారుపోవుచుండెను. భువనగర్ సమీపమునకురాగానే రోడ్డుప్రక్కనయున్న ఒకరున్నచెట్టుకుఅదితగిలి మోటారుక్రిందాయెను. ఈ వార్త గ్రామములో తెలియగానే అచాలగోపాలము వెళ్లిచూచుసరికి కారులో పదమూడుమంది ప్రయాణము చేయుచుండిరి. ప్రతివానికి పెద్దపెద్ద గాయములు తగిలిఎంతోమంది ప్రాణాపాయస్థితిలోయుండిరి. కారుపడుటకు కారణము విచారించగా యాదగిరిగుట్ట వద్దనే డ్రైవరు కల్లుత్రాగి మత్తులోయుండెననియు, భువనగిరికివచ్చుసరికి అక్కడ కారునాపి, మరల కల్లుసేవించెననియు, అతరువాత మోటారును వేగముగవదలి నడిపించుచుండెననియు, ప్యాసింజర్లుమేముఇక్కడ దిగిపోగలము, ఇందులోనున్నచో మాకుతప్పక అపాయముసంభవించునట్లున్నదని మొరపెట్టుకుంటే వారినిదిగకుండ భయపెట్టిరనియు, డ్రైవరు, క్లీనరు తోకాక వారిద్దరి సహాయులనుకొట్టడానికిగూడ ఉద్యుక్తులైరనియు తెలియజేసిరి. గాయములైయున్నవారు నీరునీరు అని తల్లడిల్లుచుండ ఇక్కడికొందరుయువకులు నీరుతెచ్చి వారిదాహముతీర్చిరి. ఇక్కడి యువకులలో కార్యదీక్షాపరుడైన శ్రీయుత కాంతారెడ్డి గారు కొందరున్నహితులతోబయలుదేరి స్టేషను వెళ్లి ఇక్కడి జరిగినభీభత్సమునుమాస్టరుగారితో తెలియజేసి ఎటులైనను డీజెలుకారు నాపగాయములుతగిలినవారిని పంపించుడని ప్రార్థించగ సరేయని డీసెల్ వచ్చుసమయమునకు సిగ్నల్ యివ్వనందున సిగ్నల్ వద్ద డీజెల్ ఆగెను. అంతకుముందే గాయములుతగిలినవారిని గ్రామప్రజలుభుజములపై తీసుకవచ్చి డీసెలువద్దకు తెచ్చి డీజెల్ లోయెక్కించిరి. ఒకరిని తెచ్చుచుండగనే ప్రాణములువదిలెను. అట్టిశవము నయక్కడ వేయుంచిరి. డీజెల్ లో యెక్కించిన అయిదునిమిషములకు ౧౫ సంవత్సరముల బాలిక ప్రాణములువదలెను. ఇట్టిసమాచారము సంభవించినవారిని డీసెల్ లోపంపిస్తున్నామని స్టేషన్ మాస్టరు సికింద్రాబాదుకైర్వేవారికి తెలియజేసిరి. డీసెలు సికింద్రాబాదుకు చేరుసరికి దవాఖానానుండి గాయములుతగిలినవారిని తీసుకవెళ్లుటకు కొన్నిబండ్లలో సిద్ధముగానుండిరి. మైనికమును సికింద్రాబాదు తాలూకా అంబరు పేట పోలీసుచారికి తెలుపగానే మున్సిఫ్ గారు అక్కడికివెళ్లి పంచనామాచేసుకొని రాత్రిరెండుగంటలవరకు అక్కడికివచ్చి తెల్లవారిన తర్వాత పంచనామాచేసుకొనిశవమునుభువనగిరికిపంపి తాకిలీసుక వెళ్ళిరి. డ్రైవరు క్లీనరువారిన్ని పోలీసువారినిబంధించి రిమాండులోయుంచిరి. సికింద్రాబాదు ఆసుపత్రికి పంపించమని కోరుకొన్నంతమాత్రాన దయతో అంగీకరించిన స్టేషను మాస్టరుగారు అభినందనీయులు.

తరువాత వార్త

దవాఖానకు చేర్చినతరువాత ఒకరుమరణించినట్లు ఇద్దరుప్రాణాపాయస్థితిలో యున్నట్లు తెలియుచున్నది.

గోలకొండ పత్రిక

చిత్రభానుసం॥ చైత్రశు॥ ౬ సోమవారము

నరేంద్రమండలి

ఇంచుమించు ౨౦ ఏండ్లనుండి దేశీ సంస్థానాలవారు నరేంద్రమండలినిస్థాపించి పనిచేయుచున్నారు. అదేవిధముగా దేశీసంస్థానాల ప్రజలు ఒకసంస్థను ఏర్పాటుచేసి దేశీసంస్థాన ప్రజామహాసభలను నడుపుచున్నారు. ఇటీవల సంస్థానముస్లిం ప్రజలలీగు ఒకటి స్థాపితమైనది. అదికేవలము ముస్లిము ప్రజలకొరకై ఏర్పాటుచేయబడినది. ఇవన్నియుకూడా లెక్కకువచ్చిన పనియేమిన్ని చేయలేదనే చెప్పవచ్చును. నరేంద్రమండలి మాత్రము దేశీప్రభువుల హక్కులను ఇంకాదిట్టముగా స్థాపించుకొనుటకై ప్రయత్నించుచున్నది. ప్రభువులకప్పుడప్పుడు తమ ప్రజలుకూడా జ్ఞాపకమువచ్చుచుందురు. తమ సనదులను మాత్రము వారెన్నడును మరచిపోరు వాటిప్రకారము తమకున్న హక్కులు, పోయినహక్కులు, రావలసినహక్కులు, వారికి సంక్రమించి తీరవలసినదనియే వారిపట్టింపు. ప్రతిజాతికూడా తనకున్న తిని కోరుటసహజమే. సంస్థానప్రజలును తమహక్కులను కోరుటకు ౧౯౩౭ తర్వాత ఎక్కువగా సాహసించినారు. అది కొందరిప్రభువులకు నచ్చలేదు. ఒక సిమ్లాసంస్థానాధిపతి స్వయముగా తుపాకీతీసుకొని తమవద్దకు మొరపెట్టుకొనవచ్చిన ప్రజలను షికారీచేసెనని అమృత్సరినియుండిరి. పూర్వపటియాల ప్రభువుపై ఒకగ్రంథమే ప్రకటించిరి. ఉత్కళరాష్ట్రములోని సంస్థానాలయందలి ప్రజలు తమప్రభువులు పెట్టేకష్టాలను భరింపలేక ప్రక్కరాష్ట్రములోనికి వేలకొలదిగా వలసపోయిరి. లింబ్డీసంస్థానమువారిపైనను ప్రజలు మొరపెట్టుకొనినిష్ఫలమైనకథ అందరికిని తెలియును. మహాత్మాగాంధీగారే ప్రాయోపవేశము చేయవలసివచ్చెను. జయపూరులో జరిగిన దురంతాలకు స్వర్గీయ జమ్నాలాలుగారి సాక్షియే సాక్షి- మైసూరులో కాంగ్రెసుపై కాల్పులు, హైదరాబాదులో కాంగ్రెసు నిషేధము హత్య, కాశ్మీరులో సత్యాగ్రహము, తిరువాన్కూరులో దివానుబహద్దరుగారి విజృంభణ, ఇట్టివి ఇంచుమించు ప్రతిసంస్థానంలోను జరిగెను.

అయితే దీనికంతకు ఏమికారణము- ప్రజలు ప్రక్కనవున్న బ్రిటిషు రాష్ట్రాలనుచూచుచున్నారు. అచ్చట ఎంతెంత అభివృద్ధికలుగుచున్నదో అదంతయు తమకొరకును కోరుచున్నారు.

౧౯౩౫లో ఇండియాకు కొత్త రాజ్యాంగశాసనము వచ్చెను- అందు దేశీసంస్థానాలవారికిని పొత్తు కుదిరింపబడెను- దేశీసంస్థాన ప్రభువులు తమకు నచ్చిన బంటులను తమప్రతినిధులనుగా అఖిలభారత శాసనసభకు పంపవలెనని ఏర్పాటుచేసిరి- ఆశాసనసభలో పీఠ్యప్రతినిధులు మూడవవంతు ఉండగలరని శాసించిరి. అంటే అఖిలభారత రాజ్యాంగాన్ని నడిపేవారు దేశీరాజులే అయినట్లయ్యెను- ప్రభుత్వనియుక్తులు, అధికారులు, దేశీప్రభువుల ప్రతినిధులు ఇంగ్లీషు ప్రతినిధులు, యూరోపియను ప్రతినిధులు వీరంతాకలసి సగముకంటే ఎక్కువగుదురు. ఇక వీరిదేరంగముంటా! దీనినిగమనించియే కాంగ్రెసువారు తిన్నగా దేశీ రాజ్యాలలో చేయిచేసుకొన ముసలుపెట్టిరి- దేశీసంస్థాన ప్రజల ప్రతినిధులు శాసనసభా సభ్యులుగానుండవలె ననిరి: దేశీసంస్థానాలలో (బ్రిటిషిండియారాష్ట్రాలలో నుండునట్టి) ప్రజా ప్రభుత్వము (autonomy) లేకుంటే సంస్థానాలకు ఫెడరేషనులో స్థానముండుట ప్రమాదకరమనిరి.

ఈసంఘర్షణను సమన్వయించుటకై ఎచ్. ఇ. వైస్రాయిగారుకూడా రెండు మూడు మారులు సంస్థానాధిపతులకు వారి నరేంద్రమండలిలో హితబోధ చేసిరి. అదిచాలాచక్కని బోధ- వారు కాలముకొద్దీ మారవలెననియు వారు తమప్రజలకు ఎక్కువ అధికారాలియ్యవలెననియు వైస్రాయిగారుహితవుచెప్పిరి అదేముచ్చటను వారు మరొకరీతిగా మొన్నటినరేంద్రమండలిసభలో చెప్పిరి. వారు సూచించినవాటిలో ముఖ్యమైనది పరిపాలనపద్ధతిలో మార్పు. వారిట్లనిరి—

"సంస్థానములు మహావేగముగా మార్పుజెందుచున్న ప్రపంచాభిప్రాయధోరణులకుతగినట్లు తమపద్ధతులను సవరించుకొనుచుండుటయు, తమక్షేమాభివృద్ధిసాధనకేగాక, కానున్న క్రొత్త భారతీయ రాజ్యాంగ వ్యవస్థయందు తాము సార్థకత్వమును గౌరవమునుగల భాగస్వాములుగా ఉండుటకును తోడ్పడు ప్రతిదానిని చేయుటయు—వెంటనే నెరవేర్చవలసినవిధి"

వారుసూచించిన రెండవవిషయము క్రొత్తక్రొత్తగాయువకులై రాజ్యభారము వహించుచున్న యువకరాజులు తమ మంత్రిసభ చెప్పినట్లు వినవలెననుట- అదిబాగాసేయున్నది. ఇది అందరికిని వర్తింపతగినదే.

వైస్రాయిగారు సూచించిన మూడవవిషయము-ప్రభువులు తమసొంతకర్చులను తగ్గించుకొనవలెననునట్టిది- దేశీసంస్థానాలలో నూటికి ౧౫ కన్న తక్కువ తీయకొను ప్రభువేకానరాడు. మొత్తము రాష్ట్రాదాయములో ఒక్కరాజకుటుంబానికే నూటికి ౧౫.న్న ఎక్కువగా వ్యయమగుచున్నది. ఈ ౧౫ పాళ్ల వ్యయముకూడా తక్కువఅంచనాగా భావించవలెను దేవిడీల కట్టడము, మరమ్మతుమున్నగునవిపబ్లికు వర్క్సు శాఖలోచేరును. రాజభవనాలపైనుండు నౌకరుల యొక్కయు పోలీసు సిబ్బందియొక్కయు వ్యయము పోలీసు శాఖయొక్క ఖర్చులోచేరిపోవును. రాజుగారు తమకు నచ్చినవారికి ఇచ్చేదానాలు ధర్మాలు, మున్నగునవి మతశాఖలోనో పొలిటికలుశాఖలోనో లెక్కకువచ్చును. రాజకుటుంబమువారు ఖండ ఖండాంతరాలలో విద్యపేరుతో పెట్టేఖర్చులు విద్యాశాఖఖర్చులలోనికెక్కును- ప్రభువులవేటలు, విందులు, మున్నగునవన్నియు ఏదోఒక లెక్కలోనో లేక చిల్లరకర్చులలోనో "మిసలేనియస్" వ్రాసివేయుదురు. ఇవన్ని లెక్కించితేకొందరి సంస్థానాధీశ్వరుల సొంతకర్చు సంస్థానాదాయములో మూడవ భాగమువరకును ఉండిన ఆశ్చర్యములేదు: ఈకారణముచేతనే వైస్రాయిగారు ప్రభువులు సొంతఖర్చులను తక్కువచేసుకొనవలెనని కోరినారు-

వైస్రాయిగారి హితవును ప్రభువులెంతవరకు పాటింతురో తెలియదు. కర్చులను తక్కువచేసుకొంటామని నరేంద్రమండలివారు అన్నారు. తమ ప్రజలయొక్క "న్యాయమైన షికాయతులను" దూరముచేయుటకై ఆలోచించినారట- నరేంద్రమండలికి ప్రధానులైన జాంసాహెబ్ మహారాజాగారు హిందూస్థానానికి చక్రవర్తి ఛత్రఛాయలో సంపూర్ణ స్వాతంత్ర్యము (Fullest freedom) అత్యధికోన్నత స్థానము (Highest status) కావలెనని ఎన్నియోమారులు దేశీప్రభువులు కోరినారని తెలిపిరి. బాగున్నది. దేశీసంస్థాన ప్రజలేమంటున్నారో జాంసాహెబ్ మహారాజాబహద్దరువారికి తెలియదా! "దేశీ ప్రభువుల ఛత్రఛ్ఛాయలో అర్థముగు (సంపూర్ణముకాదు)స్వాతంత్ర్యము,ప్రజాప్రతినిధులకు మంచి (అత్యధికోన్నతకాదు) స్థానము పలుకుబడికావలెనని కోరుచున్నారు-దానికేమిజవాబు దొరికినది!!

బికానీరు మహారాజా బహద్దరుగారు ఇండియా రాజ్యాంగ సంస్కరణములో దయనీయమగు ప్రదానము generous measure of Coustitutonal reform కావలెనని దేశీప్రభువులు ఎన్నియోమారులు కోరియుండిరని తెలిపినారు- వారికయితే భారతదేశమంతా కృతజ్ఞతాబద్ధముగానుండవలసినదే. కాని తమ దేశీసంస్థానాల మాటయెట్లు? తమ ప్రజలపైఆదేదయచూపరాదా?బికానీరు మహారాజులుంగారు గాంధీగారిని ఉదహరించినారట. ఏమి ఉదహరించినారో పత్రికలలో రాలేదు- "దేశీప్రభువులు హిట్లరుకన్న మించినహిట్లర్లు" అనిగాంధీగారు ఒకచెడ్డవాక్యము చెప్పియుండిరి. దానిని ఉదహరించలేదను కొందుము. గాంధీగారి అదృష్టమేమోకాని వారిని దేశీప్రభువులును, బ్రిటిషు ప్రభుత్వమున్నూ ప్రజలున్నూ మిత్రులున్నూ శత్రువులున్నూ ఎవరి అనుకూలముకొద్ది వారు ఆయనను ఉదహరించుచుందురు. హైదరాబాదు శాసనసభలో "ప్రజారక్షణ శాసనము"ను కావించిననాడు ప్రభుత్వపక్షాన గాంధీగారినే శాసనానుకూలముగా ఉదహరించి యుండిరి. అందరికినీ పనికివచ్చే ముసలిగాంధీ చేసుకొన్న అదృష్టమిట్టిది!

దేశీసంస్థాన ప్రభువులు మొత్తానికిమనవారు. అక్బరు, శివాజీ, రంజిత్ సింగ్, ప్రతాపసింహ, తానీషా, మున్నగువారు మనవారే అయియుండిరి. వారి స్థానాలలోనున్న మీరు ఎన్నటికైనా అట్టివారే అగుదురు. ఈ ఆశ ప్రజలలో బాగా నాటుకొని యున్నది.

చందా హెచ్చింపు

తీరునెల ఆరంభమునుండి మా పత్రికకు కొత్తసంవత్సరం ఆరంభమగును. ఇప్పుడు మేము ప్రకటించే ౬ పుటలలో వార్తలు తక్కువగానే వచ్చుచుండుట నిజమే. అందుచేత తీరు ఆరంభమునుండి ౮ పుటలు ముద్రింప దలంచినాము. చందా ౬ రూ॥కు మారుగా ౭ రూ॥ చేయబడును. ఆరుమాసములకు చందా ౩ ౧౦-౦ బ్రిటిషిండియాకు ౬ రూ॥లు కల్దారు. ౬ మాసాలకు ౩-౨-౦ కల్దారు పూర్వము కారుచౌకగా ఉన్నకాలములో మేము ౭ రూ॥ చందా నిర్ణయించియుంటిమి. కావున ఇప్పుడు హెచ్చించే చందా ౬ అంతలవరకు పెరిగినకాగితంధరలకాలములో ఏమాత్రమున్నూ ఎక్కువకాదు. పూర్వం ధరలకు వచ్చినతర్వాత చందామరల ౬ రూ॥ చేయబడును. ఇదివరలోని చందాదారులకు తీరునుండి ౭ రూ॥ లెక్కప్రకారమే లెక్కచేయబడును. చందాదారులందరును మాకు తోడ్పడి మాకుకలుగుచున్న అపారమగు నష్టమును గమనించి యీకొద్దిపాటి హెచ్చింపునకు సమ్మతింతురని మనవి.

గో. ప. ధం.

స్థానిక వార్తలు

విమానదాడులుకక్షే ఒకఊలకేయుమురు-ఒక యాలు (సీటీ-సైరన్ అని ఇంగ్లీషులోఅందురు) హైదరాబాదులో తయారుచేయబడినది- ఇందులో ఉస్మానియా విద్యాపీఠమందేఅదికట్టుదిక్కు-పరీక్షకు గాను యీబవాయించుదురు. కాని దాన్నివిని ప్రజలు జడిసిపోకూడదు-విమానదాడివచ్చిందని బెదిరిపోకూడదు-అని ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు-

... ...

ప్రధానామాత్యులు ఔరంగాబాదుకు పోవువారైయుండిరి-కాని అది ఆగిపోయినది-ఈవారములో వారుఢిల్లీకి సర్ క్రిప్సు గారి ఆగమనసందర్భములో మాట్లాడుటకై వెళ్లుచున్నారు. రెండుమూడువారాల క్రిందట మహామాత్యులుగారు ముఖ్యన నిజాంప్రభువు గారివద్దకు ముకొని వారితో గంటకాలముపైగా ముచ్చటించినారు-

... ...

హైదరాబాదు రక్షణసంఘమునందలి బాలాగ్రంథ లేడీలో జరిగిన ఒక సంఘసభానంతరము మహామాత్యులతో నవాబు సర్దారుయార్జంగు బహద్దరుగారి నాయకత్వములో హైదరాబాదు వామన నరసింగరావుగారితోకూడినసమితి ఒకటి కలసివారితో చాలాసేపు మాట్లాడినారు.

... ...

కొంతకాలముక్రితం తన పెండ్లాము సంసారముచేయలేకపోయినది వాడు దొంగతనంగా నోట్లరూపాయలుచేయు జాతీను పోలీసు వారికి తెలిపి ముగనితెప్పించి-హైదరాబాదు ఫౌజ్దారీకోర్టులో ముగనిపై సాక్ష్యము చెప్పించి- ముగనికక్షసాధింపవచ్చి భార్యను పొడిచేదానికిపాయెను. అప్పుడు కేసుఖరుపు జుల్ఫ్ కరీముల్ బేగ్ అను పోలీసు ఉద్యోగి అడ్డపడి గాయములు పొందెను-

... ...

హైదరాబాదు మార్కెటు డైరెక్టరు గారగు క్రాఫోర్డ్ గారు తమపదవినుండి విరమించుకొని స్వదేశమునకు వెళ్ళిపోయినారు-

... ...

ప్రభుత్వప్రకటనవారిట్లు తెలుపుచున్నారు- నిజాం రైల్వేవారిచర్యలు యుద్ధప్రచారములో సహాయకరించును కావున ౧౫మార్చినుండి రెండు నెలలు రైలులు కూలికు రైల్వేవారు ఊరేగింపులు సభలు సమావేశములు ఏవియు చేయకూడదని ప్రభుత్వమువారు శాసించుచున్నారు- ఇట్టియుద్ధ కాలములో అవరించువ రక్షణయివ్వబడును-

... ...

తెలుగు రచయిత్రీ శ్రీవైష్ణవసంఘ ప్రథమవార్షికోత్సవము పబ్లిక్ గార్డెన్సు మే ౨౧-౨౨ తేదీలలో శ్రీమాన్ నవాబ్ బహద్దర్ అరావముదు అయ్యంగారు బి-ఎ-బి-ఎల్-ఎమ్-బి-ఇ గారి అధ్యక్షతక్రింద హైదరాబాదులో జరుగగలదు. ఏప్రిల్ ౩-వ తేదీలోగవచ్చినవ్యాసములే గ్రహింపబడును. దయచేసి తెలుగులోని ఉపన్యాసములు పంపవలెను-అడ్రస్ "శ్రీవైష్ణవ సంఘకార్యదర్శి, శ్రీనివాసగ్రంథాలయము, సితారాంబాగు, నవ్యహవేలి. దక్షిణహైదరాబాదు."

... ...

౧౭మార్చినాడు సికింద్రాబాదు పాటనబజారు ఆర్యసమాజమువారు ప్రొద్దున హోలీఉత్సవము చేసిరి-అధ్యక్షుడు యువకృష్ణస్వామిగారు తెల్లగుర్రబండ్ల ఓంపతాకమునుబట్టుకొని ఊరేగింపు సాగించిరి- మూసాభాజాబజారువద్ద అంజయ్య యువజనసంఘమువారు వారికి స్వాగతమిచ్చిరి- అచ్చట హోలీయొక్క పవిత్రతనుగూర్చి అన్యత్రుమాటాడి అల్లరిచేష్టలుహిందువులుచేయుచేయకూడదని తెలిపిరి.

... ...

౧౬మార్చి మంగళవారమునాడు హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయములో రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారి అధ్యక్షతలో ఉగాదిసమావేశముజరిగెను. స్త్రీలచేతను పురుషులచేతను అల్లరి బాలబాలికలచేతను పాటలంతయు జరిగెను. బూర్గుల రామకృష్ణారావుగారును సువర్చనాచారిగారును ఉగాదినగురించి కొన్నివిశేషములు చెప్పిరి. ౧౦ ఏండ్ల బాలుడు వేద పాఠమును ఘనముతోసహా దేవు-రామానుజస్వామిగారు ఉగాది పచ్చడియొక్క విశిష్టత ఆయుర్వేదప్రకారము దానిలో నిఱయుర్వేదతత్త్వమునుగురించి ఉపన్యసించిరి- స్వామికుమారులునుబాలికలు అద్భుతముగా నట్యము చేసెను-బూర్గులరామకృష్ణారావుగారిమార్గము నవ్వుతీరాయిగారికుమార్తెయు ఓసెలపైపాటపాడిరి-రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారు "ఓయమ్మకేమనుదును "అను పద్యముతో అంత్యకవిపద్యములపాటి ప్రారంభించిరి-అటనితో దమగారుపాడెను-అందులో ఐదుగురు స్త్రీలున్నవాళ్లున్నారు-వారే ఎక్కువపద్యాలుచదివిరి-తర్వాత పప్పుప్రసాదం తాంబూలము పంచిపెట్టబడెను- అటుపిమ్మట సువర్చనాచారిగారు పంచాంగశ్రవణముచేయించిరి-నవ్వుతూ హాస్యయుక్తముగా తమపంచాంగమువల్లఫలితములు వివరించిరి-సమావేశము చాలా ఆనందయుక్తముగా ఉండెను.

... ...

మహాత్మా గాంధీగారి హరిజనపత్రికను హైదరాబాదులో అచ్చువారు పంచిపెట్టుటలేదనియు అవిధముగా ప్రభుత్వాజ్ఞప్తి జరిగినదనియు ఘూల్ గారు పత్రికలలో ప్రకటించినారు-

... ...

౧౭మార్చినాడు గుంటూరుజిల్లాకుచెందిన నారాయణ వివాహము బి-సుదర్శనరావు కుమార్తెతో సికింద్రాబాదు చెన్నకేశవదేవాలయములో జరిగెను.

... ...

ప్రభుత్వప్రకటనవారిట్లు వ్రాయుచున్నారు- నాందేడులోనిమిల్లులో పోలీసులాకీఫ్వార్డు చేసిననిషయములో ఈక్రిందివిషయము తెలియవచ్చినవి- ౧౭మార్చి ౧౯౪౧నాడు ఉస్మానియామిల్లులోనికూలీలపైన చేయబడిన ఆరోపణలను పోలీసువారు విచారించుటకువెళ్లిరి. అప్పుడు ఒకజవాను అతనివెంటనున్నవారిపై సుమారు ౧౦౦ మందికూలీలు లాఠీలతోపైబడిరి అప్పుడువారిపై బల్లాలతో నేరములు మోపబడి ౧౬మందిని అరెస్టుచేసిరి. మధ్యాహ్నము౩గంటలకు ౭౦౦మంది గుంపుగచేరి పోలీసుస్టేషనుకుపోయి ౧౬మందిని వదలుమని అల్లరిచేసిరి ఎవరుచెప్పినావినలేదు- పిగాదౌర్జన్యము చేయుట్లుకనబడెను. జిల్లామేజస్ట్రేటు ఎవరెంతమాత్రము దిగ్గరాలేదు అధికారి వారికి బోధించిరి-వినలేదు-అప్పుడువారిని అక్రమసంఘముగా ప్రకటించి అక్కడికినిభిద్యనరుమని వారిపై లాఠీచార్జ చేసి వెళ్ళగొట్టిరి- అందెవ్వరికిని గొప్ప దెబ్బలు తగులలేదు-వారికిపైపైన చికిత్సచేసి కట్లుకట్టిఅప్పుడే ఆసుపత్రినుండి పంపివేసిరి-

... ...

ప్రభుత్వప్రకటనశాఖవారిట్లు తెలుపుచున్నారు-హైదరాబాదులోనుమట్టును కర్రలకన్నచాలాప్రమాదాలు జరుగుచున్నవి- గతసంవత్సరముకన్న ఈసంవత్సరం కర్రలకొట్లాటల చికిత్సకై వచ్చినవారిసంఖ్య ౩౦౦కంటె ఎక్కువగా పెరిగిపోయినది-అందుచేతకర్రలను సహాయిగారు ఉంచరాదు- ఎవరైనాకర్రలను కొనియుండినచో తమకర్రలను లైసెన్సు పొందవలెను- లేకుంటేఅవి చంపబడును- అట్టివిషయములో ఎవరైనా అడ్డమువచ్చినచో వారికిశిక్ష యియ్యబడును-

... ...

వరంగల్లో ఇత్తేహదుబాద్ కార్యకారిణీవారి అసాధారణసభజరిగెను- నవాబ్ బహద్దరుయార్జంగుగారు వారితమయాయులను ఆడబిల్లలకై...

హిందూస్థానానికి డొమినియన్ స్థానము దొరికినప్పుడు హైదరాబాదురాష్ట్రానికి సంధిపత్రప్రకారం సంపూర్ణస్వాతంత్ర్యమిచ్చివేయవలసినదని స్పష్టముగా బాగా తెలిసేటట్లుగా బ్రిటిషువారికి హైదరాబాదుప్రభుత్వమువారు తెలియజేయవలసిందని తీర్మానించిరి.

... ...

హైకోర్టుజడ్జీలలో ఒకరైన న. వాజిర్యార్ జంగుబహద్దరుగారు ౧౫మార్చినాడు తమఉద్యోగమునుండి పెన్షనుపై విరమించుకొనిరి. వారును ౨౨ఏండ్లు జడ్జీగాపని నిర్వహించియుండిరి.

... ...

గతవారము గనేరీవాలాగారు సీతారాంబాగుదేవాలయమంటపములో ముసల్మానుహిందూనాయకులకు సమిష్టిభోజనపువిందుచేసిరి-అందరునుకలిసి ఏకపంక్తిలోకూర్చొని విస్తర్లలో భోజనముచేసిరి- లాడూ ఖీర్ మున్నగుమాధుర్యభక్షణ పదార్థాలు ఎక్కువగా వడ్డింపబడెను. మును నాడుభుజించినతావైనమంటపమును పుణ్యాహవాచనమంత్రాలతో పరిశుద్ధముచేసిరి.

... ...

ఈసంవత్సరము ఎండకాలము కాబట్టి హైదరాబాదునగరంలోని అన్నిపాఠశాలలున్నూ కచ్చేరీలున్నూ ౧౬ఏప్రిల్ నాటినుండి ప్రొద్దుటికచ్చేరీలుగా నడచును. పాఠశాలలు ఉదయం ౭॥౦ఆటకున్నూకచ్చేరీలు ౩-౩౦నుండి ౧౨-౩౦వరకు నడచును. జిల్లాలలో ఖుర్దాదుతెల అదినుండి ప్రొద్దున ౭గంటనుండి ౧౨గంటలవరకుండును.

... ...

"బహాదర్ రాజపుత్" అను హిందీగ్రంథమును హైదరాబాదురాష్ట్రములో రాకూడదని ప్రభుత్వమువారు నిషేధించినారు ఇది హిందూముసల్మానులకు ద్వేషముకలిగించునదనిషేధించినారు.

సికింద్రాబాదుగుమాస్తా సంఘస్థాపన

(ఒ-వి) సికింద్రాబాదు, ౧౯-౩-౪౨

ఈరోజు శ్రీకొల్లప్పగారిసభలో శ్రీ నారాయణరెడ్డిగారి అధ్యక్షతన సికింద్రాబాదు గుమాస్తాల బహిరంగసభజరిగెను. శ్రీ యుత్ శ్యామరావు, అళ్వారుస్వామిగార్లు ఉపన్యసించిరి. ప్రాథమికవిషయములు అంగీకరింపబడెను- దిగువవారినిముగ కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడెను:-

అధ్యక్షుడు, కట్టకోట అళ్వారుస్వామిగారు కార్యదర్శి, టి-నారాయణరావు, రామకోటయ్యగారు, కోశాధ్యక్షుడు, ఘనశ్యామదాసుగారు, మరిపదునలుగురు కార్యనిర్వాహకవర్గ సభ్యులు ఎన్నుకొనబడిరి.

ఆర్యసమాజోత్సవము

(స్వ.వి.) మహబూబునగరం ౧౭-౩-౧౯౪౨

ఆర్యసమాజమందిరములో సాయంత్రి ౭ గంటలకు హవనము గావింపబడెను- సంధ్యావందనము శ్రీచూడా, పండిత యం. నారాయణరావు గారు స్వహస్తముతో ధ్వజారోహణము గావించిరి- అంపయిత లిది "ఝండా బంకేజా" గీతము పాడిరి. ప్రార్థన ప్రభాకరావు గావించి తెనుగులో బోధించిరి. ఆర్యసమాజపు ఆచారము లగూర్చి, హిందూ ముస్లింల సఖ్యతను గూర్చియు శ్రీ సాంబమూర్తి మొదలగువారు ఉపన్యసించిరి. ప్రస్తుత యుద్ధపరిస్థితులలో ఆత్మరక్షణ శక్తి గనుదోగ్యాల్పు గావించుకొనవలెనని బోధించిరి. శ్రీ కొండారెడ్డి గారు హిందువుల కథను బాలీయగేయంగా పాడుచు బోధించిరి- ఈ వీసము మూడువందలకుల్లోగా జనము వచ్చెను- సమాజమందిరము జనముతో కిక్కిరిసియుండెను. శాంతిప్రార్థనానంతరము వైదికధర్మకీజై, శ్రీ దయానందసరస్వతీ మహాఋషికీజై, యను జయధ్వనులతో సభ ముగిసెను.

పంచాంగశ్రవణము

శ్రీ రామమందిరములో పంచాంగశ్రవణము గావించబడెను- శ్రీ రామభక్తసమాజము వారు రాత్రి భజనజేసిరి- శ్రీ సీతారామాంజనేయ భక్తసమాజము వారు హనుమదాలయములో భజన గావించిరి- ఈరీతి గాపలచోట్ల ఉగాదిఉత్సవాలు ఆయ పెదంగా జరిగెను.

క్లబ్బు స్థాపన

(ఓ.వి)

కామారెడ్డి తాలూకాలోకేరిన బీబీపేట గ్రామమునందు జరిగినకొత్తవిషయం, మా బీబీపేట గ్రామవాస్తవ్యులమందరము కలసి ఒకసభ చేర్పరచుకొని, సభలో అధ్యక్షని, సహాయుని, కార్యదర్శిని నియమించుటకొరకై అస్తూల్ ప్రసాదు వారి యింటియందు సాహెబు గారి ఇద్దికి పోయి విన్నవించి వారియనుమతితో మరివారిసహాయముతో ఉపాధ్యాయులగు సయ్యద్ అబ్దుల్లాఖాదిరిగారి పరిమితముచే ఒక క్లబ్బును దేర్పరచుకొని యున్నారము, వైసంఘమువారందరము అభిమానించి శక్తికొలది ద్రవ్యసహాయమొసర్చి ప్రస్తుత అనుకూలపరికరములను తెప్పించుకొని మూలధనము సంఘటించినతో అధునిక పరికరముల నాలోచించగలము.

నల్లగొండ జిల్లాలో నవమాంధ్ర మహాసభ ఎన్నికలు

(విలేఖరి)

౧౯-౩-౪౨ తేదీన నల్లగొండయందు నూతన నియమావళి ననుసరించి జిల్లా ఆంధ్రజనసంఘము ఎన్నిక, మరియు నవమాంధ్రమహాసభకు వెళ్ళు ప్రతినిధుల ఎన్నిక విజయవంతముగా జరిగినది- సుమారు ఇరువదిమంది స్థానిక సమితుల సభ్యులు సమావేశమై యందు పాల్గొనిరి రాబోవు సంవత్సరమునందు జిల్లాయందుపనిచేయుటకు శ్రీ యం. నారాయణరెడ్డి గారు జిల్లాసమితి అధ్యక్షులుగను, శ్రీ గవ్వ అమృతరెడ్డి గారు ఉపాధ్యక్షులుగను, శ్రీయుతులు కే. వెంకటరామారావు కె. వెంకటనర్సింహారావు గారలు సంయుక్తకార్యదర్శులుగను ఎన్నుకోబడిరి- ఇంతేగాక ఉపాధ్యక్షులుగ నున్న శ్రీ కేశపల్లి కొండలరావుగారు కోశాధ్యక్షులుగా ఎన్నుకోబడిరి- కాలూ కామయుగ్గును చొప్పున సాధారణ సభ్యులుగూడా ఎన్నుకోబడిరి.

నల్లగొండజిల్లాయందు మూడువేల ప్రాథమిక సభ్యులు చేర్చబడినందున, నియమావళి ననుసరించి జిల్లాకు ౧౫మంది ప్రతినిధులను మహాసభకు పంపించే అధికారము లభించినది- ఎన్నుకోబడిన ప్రతినిధులసంఖ్యలో వివిధ భాగములకు చెందినవి క్రింద నుదహరింపబడినవి

భువనగిరి తాలూకా: ౫.౦- సూర్యాపేట తాలూకా ౨.౦- నల్లగొండ తాలూకా ౨.౦- మిర్యాలగూడెం ౧ కూడ నగునవి- మొత్తముపై ఎన్నికలు స్థానిక సమితి, మరియు జిల్లా సమితి సభ్యుల కృషి ఫలితముగా జయప్రదముగా జరిగినవని చెప్పవచ్చును-

మదరాసులో పోలీసుల కాల్పులు

మదరాసులో ఒకింగహాం కర్నాటక్ మిల్లులో కొందరు పోయిన శుక్రవారి ౧౯, ౨౦ తేదీలలో సమ్మెచేసిరి నవారల జీతములను కోసినందుకై మార్చి౯వ తేదీన పనివారలందరును సమ్మెకట్టిరి. మార్చి ౧౦వ తారీకుఉదయంవరకు మిల్లులు తెరవలేదు- ౧౧వ తారీకున మధ్యాహ్నము ౧-౪౫గంటలకు పనివారలు శాంతముగా పనులకు రావచ్చుననియు, కాని సమ్మెకట్టినరోజులకు జీతము లివ్వబడవనియు అధికారులు ప్రకటన చేసిరి- కార్మికసంఘము వారు పనివారలను పనులకుపొమ్మనిరి- పనివారలు మిల్లులో ప్రవేశించిగాని పనిచేయునిష్టములేక మిల్లుసామానులను పాడుచేయ మొదలిడిరి- అందుచే పోలీసువారు రక్షించబడిరి. పనివారలు పోలీసువారలనుకొట్టుచు, వారి కారులను పాడుచేయుచు అల్లరి ఎక్కువ చేయసాగిరి- అందుపై పోలీసువారలు తుపాకులు ప్రేల్చిరి- అందుచే నాలుగురికి దెబ్బ ౮ గురు ప్రభుత్వోద్యోగులు, ౧౭మందిపనివారలు చాలబలమైన దెబ్బలుతినిరి. ౧౦మందికి చిన్న గాయము లయ్యెను.

హైదరాబాదుకు బందరురేవు అప్పగింత

సర్ విజయగారికి మదరాసు గవర్నరు గారి సమాధానము

మదరాసు, మార్చి౧౧:-

ఆంధ్రమహాసభాధ్యక్షుడు మహారాజకుమార సర్ విజయ, ఎం-ఎల్-ఎ. గారు యిట్లు ప్రకటించుచున్నారు:-

ఆంధ్రమహాసభా కార్యవర్గమువారు గావించిన యీదిగువతీర్మానమును నిన్న గవర్నరుగారికియిచ్చితిని: "ఆంధ్రమహాసభ విశాఖపట్నంలో ఏకగ్రీవంగా గావించిన తీర్మానంప్రకారం కేంద్రమునందును, రాష్ట్రములలోను ప్రజాప్రతినిధి ప్రభుత్వములను స్థాపించినచో శాసనసభ్యులును, ప్రభుత్వంవారును ఆంధ్రరాష్ట్రమును ప్రత్యేకించుటకు అవసరమగుచర్యలన్నిటిని వెంటనే అమలుజరుపవలెనని యీసంఘమువారు కోరుచున్నారు."

గవర్నరుగారి ప్రత్యుత్తరము

గవర్నరుగారు యీవిషయమున తానిప్పుడేమీ చెప్పలేననియు యింకా మందిరోజులువచ్చినపుడు అట్టియేర్పాటు జరుగగలదనియు చెప్పిరి- ఆంధ్రులమనోభావమును బాగుగ నారుగుర్తించిరి.

దక్షిణగాను ప్రకటింపనున్న ఇండియావిధానమునందు ఆంధ్రరాష్ట్రవిషయముండునాయని నేనడుగ, అదియుండ జేరదనిరి- చెన్నరాష్ట్రపు అదాయవ్యయపట్టికయందు ఆంధ్రజిల్లాల జమాఖర్చులు ప్రత్యేకించుటగూర్చి ఆలోచించెదవని యిదివరకు నేనుసూచించినప్పుడు గవర్నరుగారు తెలిపినవిషయం జ్ఞాపకంజేసితిని- ఇప్పుడు అర్థికకార్యదర్శిసాక్టు బొవుగారు యీపని వీలుగాదనియు, కాగితము కరవగుటచేతను, రూ౫౦,౦౦౦ అధికవ్యయమగుచుండునను, ఆంధ్రుల యీకోర్కె యిప్పుడుతీర్చుటకు వీలులేదనియు చెప్పిన విషయమును సూచించితిని. అటువంటి సబ్జెక్టువిభజనకు ఆక్షేపణపరిపాలనాశాఖ అసౌకర్యమునకు సంబంధించినదే కాని. రాజ్యాంగ విషయమగు ఆక్షేపణ కాదనియు, మూడుకోట్ల ప్రజలువాంఛించునట్టి చాలముఖ్యమయిన విషయమునియు రూ౫౦ ౦౦౦ వ్యయమే ఆక్షేపణగానించిన చో, అఖర్చు ప్రత్యేకింపబడిన ఆంధ్రజిల్లాలరాబడినుండి చెల్లుకోవచ్చుననియు చెప్పితిని- దానిపై గవర్నరుగారు సానుభూతిచూపి, యింతయావశ్యమయినప్పటికిని ఏమయిన వెంటనే ఏర్పాటుచేయుటకు వీలుండునే మో చూతుననిరి.

బందరురేవు హైదరాబాదు నవాబుగారికి ఒసంగుటగూర్చి ఆంధ్రులకుగల అసమాధానము గూర్చిన తీర్మానము కూడ గవర్నరుగారికిచ్చితిని- ఈ వార్తవిని ఆశ్చర్యముగా నున్నదనియు, కేవలము వదంతియనియు గవర్నరుగారనిరి-

దేశరక్షణసంఘములో ఆంధ్రులనునియమించుటగూర్చినతీర్మానము గవర్నరుగారికి తెలిపితిని. ఆసంఘంలో యింకా ఎక్కువమందినిచేర్చుకొన్నచో తప్పక ఒక ఆంధ్రునినియమించెదనని గవర్నరు గారనిరి.

ప్రజాప్రతినిధిప్రభుత్వములలో యిదివరకు రాయలసీమవారికి ప్రాతినిధ్యము లేకుండెను. గావున యికముందుతిరిగి ప్రజాప్రభుత్వము ఏర్పాటగుచో దత్తమండలాలకు తగిన ప్రాతినిధ్యముండవలెనని తెలిపితిని- క్రొత్త ప్రజాప్రభుత్వం మంజేర్చునప్పుడు యీవిషయంవారికి తెలియజేతునని గవర్నరుగారనిరి.

ఆంధ్రులు పెక్కుమంది మలయాబర్మాలనుండి వచ్చుచున్నారనియు, వారికి తగు సౌకర్యములు చేయవలెననియు చెప్పితిని. ఈకష్టసమయమునందు ప్రభుత్వమువారు ఎంతచేయగలరో అంతయుచేయుచున్నారనియు, ఏకేసులోపముంటేన్న చో ప్రత్యేకముగా విన్నవించిన యోచింతుమనియు గవర్నరుగారు చెప్పిరి-

ఇల్లు అద్దెకు

బాగుగా గాలివచ్చు 7 పెద్దగదులు, విద్యుద్దీపము, నీటినల్లా, శానిటరీ ఫిట్టింగులు, గ్యారేజీ, పరియునౌకరుల యిల్లు కల్గినబంగళా, పట్టణమధ్యన నివాసయోగ్యమైన స్థలము. స్కూళ్ళకు మార్కెట్టుకు సమీపము. కాచిగూడ రోడ్డుకు కలిపి తయారుచేయుచున్న పెద్ద క్రొత్త రోడ్డు కెదురుగా యున్నది. డాక్టర్లకు హాస్టళ్ళకు మొదలగువాటికి చాలా ఉపయోగము- రాంకోట్‌లో డెనిస్టు మారిస్ యింటికి ఎదురుగా.

త్వరలోవచ్చి అయింటియందే విచారించుము.

జె. యఫ్. సిక్వేరా

యజమాని

ఇండియాకు విమానాల సహాయము

అమెరికా బ్రిటనులనుండి వచ్చుచున్నది

భారతదేశమున విమానాధికారుల ప్రధానాధిపతిగ నియుక్తుడైన ఏర్ మార్షల్ సర్ రిచర్డుపీయర్సు గారు మార్చి౧౫వ తేదిన పత్రికల ప్రతినిధులతో తనమొదటిముచ్చటలలో ఈక్రిందివిషయములను తెలిపినారు:-

అమెరికా, సంయుక్తరాజ్యము, బ్రిటనులనుండి భారతదేశమునకిప్పుడువిమానములు ఎక్కువగా పంపబడుచున్నవి. అమెరికా సంయుక్తరాజ్య సైనికాధికారులు భారతదేశమందు ప్రధాన కార్యాలయము నేర్పాటుచేసికొనినారు- భారతదేశసేన త్వరలో జపానుమీదికి పోయి పోరాడదలచియున్నది. ఇందుకై చైనాలోను రష్యాలోను మూలస్థానములను ఉపయోగించదలెను. నేడు భారతదేశమున బ్రిటిషుపక్షపు విమానములబలము బర్మాయుద్ధప్రారంభములోకంటె ఇప్పుడు చాలఎక్కువగానున్నది- సహాయబలము అంతకంతకు ఎక్కువగానవచ్చిపడుచున్నది బ్రిటిషువిమానములును అమెరికావిమానములును ఒక్కొక్కటిగ ఒక్కొక్క జపానువిమానముకంటె గొప్పవియే- కాని సైబురిపసిఫిక ప్రాంతములో జపానువారివిమానాలసంఖ్యఎక్కువగానుండినది జపానువిమానబలమును చిన్నచేయుటకాదు- జపాను వైమానికదళము మంచికీర్తిసంపాదినది. గట్టికట్టుబాటుగలది-వారు అవశ్యమైన కట్టుబాటుతోను, ధైర్యముతోను పోరాటముచేసినారు- భారతదేశమునరక్షించుటకును, భారతదేశమునుండి శత్రువు త్రిప్పికొట్టుటకును చాలజాగ్రత్తగా కార్యక్రమము ఇదివరకేఏర్పాటుచేయబడినది- ఇప్పుడు అమెరికానుండియు, బ్రిటనునుండియు వచ్చేవిమానాలలో అమెరికనులును, బ్రిటిషువారలును పైలట్లుగనుండగలరు-భారతీయ విమానదళమునకు క్రొత్తవిమానము లిప్పించుటకును ఒకవిధానముండెను.

ఎ. ఆర్. పి

వాయుదాడి రక్షణోపాయములను గురించిన ఆదేశములకై హైదరాబాదు రేడియోస్టేషనును వినుడు.

ప్రతి సాయంకాలము

౭-౩౦ ౭-౦ గంటల మధ్య

౧౬ అర్దిబెహెస్తు ౧౩౫౧ } నుండి
౨౦ మార్చి ౧౯౪౨ }

(హైద్రాబాదు ప్రభుత్వ ప్రకటన శాఖ వారిచే ప్రకటితము.)

శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయము వైజ్ఞానిక సభలు

ఏప్రిలు ౧వ గురువారమునుండి శనివారముదనుక ప్రతిదినము సాయంకాలము ౬-౩౦ నుండి సభలు జరుగును.

కార్యక్రమము:- ౨-౪-౪౨ నాడు అధ్యక్షులు- శ్రీ డా- కాశీశ్వరరావు గారు, బి-యస్ సి. ఉపన్యాసము "భారతీయ విజ్ఞానశాస్త్రములు" అను విషయముపై శ్రీ పండిత చి-వీరభద్రశర్మగారు, "అణువిజ్ఞానము" అనువానిపై శ్రీ ఇ- సీతారామారావుగారు, ఎం-ఎస్సి-

౩-౪ ౪౨ నాడు అధ్యక్షులు శ్రీ సుబ్బయ్యంగారుగారు, ఎం-ఎస్సి-ఎల్-ఎల్-బి ఉపన్యాసములు "ఆధునిక యుద్ధపద్ధతులు" అనువానిపై శ్రీ-వి భీమయ్యగారు, ఎం-ఎస్-సి-"రేడియో క్యాప్ట పరిణామములు" శ్రీ కే. గోపాలరావుగారు, బి ఎ బి-ఇ.

౪-౪ ౪౨ నాడు అధ్యక్షులు శ్రీ-వి-రమణారావు గారు, ఎం-ఎస్-సి-ఉపన్యాసములు "ఖనిజ ప్రదర్శనము"ను గూర్చి శ్రీ శ్రీనివాసాచార్యులుగారు, బి-ఎ "సృష్టిజీవితములోని-రహస్యములు" అను దానిపై శ్రీ కృష్ణకృష్ణమాచార్య, కే టి- రామానుజస్వామి గారును, ఉపన్యసించెదరు సోదరసోదరీమణులందరును సకాలమునకువచ్చి జయప్రదము చేయప్రార్థన

విధేయుడు,

బిరుదు వేంకటశేషయ్య,

గౌ- కార్యదర్శి,

సర్ స్టాఫర్డు క్రిప్సుగారితో కలియుటకు నరేంద్రుల సమితి

దేశీయసంస్థానములవారలు సర్ స్టాఫర్డు క్రిప్సుగారికికలిసిగాని వారికి సంస్థానముల అభిప్రాయములనువివరముచేయుటకై నవనగర్ సంస్థానాధిపులగు జంసాహెబు గారును బికనీరు, పాట్యాల, రాంపోరు, చిన్నదీవాన్ సంస్థానముల అధిపతులును, సర్ వి-టి-కృష్ణమాచారి, ఘశారివారు, సర్ సి-పి-రామస్వామిఅయ్యర్ గారలును సభ్యులుగగల ఒకసమితి ఏర్పాటుచేయబడినది- వీరలు క్రిప్సుగారిని ఢిల్లీలో కలిసెదరు- ఈసమితిమాత్రమేగాక ౨౧తో పులగౌరవము, ౧౯ తోపుల గౌరవములుగల సంస్థానములన్నియు, ఇండూరు, తిరువాన్కూరువంటి స్థానములతో సహా మార్చి౩౦ముగియులోగా కేంద్రముతమ విషయమును గురించి చేరేటిసభ జరుపుకొనవచ్చును.

... ...

కాంగ్రెసు కార్యసమితి ఆలోచన

ఢిల్లీలో కాంగ్రెసుకార్యసమితిసమావేశము నకై అధ్యక్షుడగు మౌలానాఅబ్దుల్ కలాంఆజాద్ గారును, నెహ్రూగారు మరిముగ్గురుసభ్యులును మార్చి౧౭తేది నాటికే చేరుకొని నప్పుడు పత్రికల విలేఖకులు అధ్యక్షులవారిని సమీపించి సర్ స్టాఫర్డుక్రిప్సు గారి రాయబారవిషయమై అభిప్రాయమునడుగగా, అజాదుగారిట్లు చెప్పి: "సర్ స్టాఫర్డుక్రిప్సు గారి సూచనలను గురించి ఏదిగాని యింకను నిర్ధారణచేయరాలేదు- అందువల్లనేమియు చెప్పజాలము. కానికార్యసమితివారు అది ఆలోచించదగినదేయగుచో వాటినిగురించి ఆలోచించగలరు- ఏదైన నిర్ణయమున్న దానిని వెంటనే యిచ్చినచో సమయంతయు వేటనే పూర్తికాగలదు."

మున్నూరుకాపు చరిత్ర

ఉత్తమరచనకు బహుమానము

అఖిలభారత మున్నూరుకాపు మహాసభయొక్క ఆహ్వానసంఘమువారు మున్నూరుకాపుచరిత్రను చారిత్రికాది నిదర్శనములతోసహా వ్రాసి యిచ్చినవారికి ౧౧౬ రూ॥ హాలీలు బహుమతిగా ఇచ్చుటకు నిర్ణయించుచు ఈక్రింది నియమములను ఏర్పాటుచేసినారు.

(౧) మున్నూరుకాపుచరిత్రయొక్క రచన తెనుగులో ఉండవలెను.

(౨) అది ౫౦ అచ్చుపుటలవరకు ఉండవచ్చును.

(౩) దానిని ఏప్రిల్ ౨౫ తేదీలోపల హైద్రాబాదు గోలకొండ పత్రికాలయములో "కార్యదర్శి మున్నూరుమహాసభ ఆహ్వానసంఘము" అను విలాసమునకు పంపవలెను.

(౪) వచ్చిన రచనలలో ఉత్తమమేదియో ఆహ్వాన సంఘమువారిచే కోరుకోవబడిన ముగ్గురు పండితులు నిర్ణయింతురు. అట్టినిర్ణయములో ఉత్తమమైన రచనకు ౧౧౬ రు హాలీలియ్యబడును.

(౫) దానిని ముద్రించి ప్రచురించుటకును అమ్ముటకును కాపీరైటు హక్కులన్నియు ఆహ్వానసంఘమువారివిగాని వారివలన ఏర్పరుపబడినవారివిగాని అయియుండును.

(౬) పరీక్షకుల అభిప్రాయములో ఏదియు ఉత్తమముకాదని నిర్ణయమైనబహుమానము ఇయ్యబడదు. అట్టిప్రతులును వాపసు ఇవ్వబడజాలవు.

(౭) రచనలో చరిత్ర, శాసనములు, కావ్యాదులలోని హవాలాలు, కైఫీయత్తులు మున్నగు ప్రామాణికమగు ఉదాహరణములు స్పష్టముగా ఉండవలెను.

ఇట్లు

మున్నూరుకాపుతృతీయమహాసభ ఆహ్వానసంఘము

హైద్రాబాదుబజారు ధరలు

౧౯-౩-౧౩౫౧ఫ,

పల్లా ౧కి ౧౨౦ సేర్లకూరగాయధరలన్నీ ఖాలీసే.			
వివరము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కందిపొంబర్లు	౨౪ నుండి ౨౫ వరకు		
కంబర్లు	౨౪	౨౩౬	
ఢిల్లీతోగాలు	౨౪	౦	౦
రాంపాగర్లు	౨౧౫-౨౨౫		
నానక్రాం	౨౨, ౨౪ పాతవి		
"	౨౪ ౦ ౦ పాతవి		
ఆర్కాటీ	౨౨-౨౨౬ కొత్తవి		
"	౨౪ ౦ ౦ పాతవి		
కోహాముకి	౨౧౬-౨౨		
బుడుములు	౨౧ ౦ ౦, ౨౦౬		
దేశావరి	౨౦, ౨౧౬ వరకు		
గోధుమలు			
పిస్సీలు	౨౪	౪	౦ అన్నిరకములు
ఒబ్బి	౨౨-౨౦ వరకు		
బన్సీ	౨౪	౦	౦
పోటియా	౧౯-౨౦ ౦ ౦		
ఎర్రగోధుమలు	౨౦ ౨౧		
తెల్ల జొన్నలు	౯ నుండి ౯౹ వరకు		
పచ్చ జొన్నలు	౧౦౹౬		
మినుగులు	౧౯, ౨౯౹౭ వరకు		
కొమ్ము రొబ్బరవి	౧౦	౯	౦
మినుములు	౧౪	౧౨	౦
ఉలవలు	౧౩	౧౦	౦
సజ్జలు	౧౨	౦	౦
నూనెలు			
పెసర పప్పు	౨౧-౨౨		
కంది "	౨౦, ౨౧, ౨౨		
పెసరపప్పు"	౨౧ ౨౨ ౯ ౦ ౨౩		
ఉలవ "	౨౦	౦	౦
మినప "	౨౧ ౦ ౦ ౧౩౬		
శనగ "	౨౦ ౦ ౦		
బెల్లము	౨౦ వరకు		
చక్కెర	౧౨, ౧౨ ౯ ౦		
పుట్నాలుగడ్డ	౪ నుండి ౩ వరకు		
పరుగు శుంఠి	౨౫ నుండి ౩౨ వరకు కొత్తది		
చక్కెర మణుగు [౪౦ సేర్లు]			
జావా	" " ౧౪	౦	౦
బొంబాయి	" " ౧౭	౦	౦
మద్రాసు	" " ౧౩	౧౫	౦
నిజామాబాదు	" " ౧౩	౧౨	౦
ఎర్రచక్కెర	" పల్లా ౨౦	౦	౦
దర్గాచక్కెర	" ౪౦ సే. ౧౯	౦	౦
ఎల్లిగడ్డ మణుగు ౧౨ సే.	౨	౪	౦
అల్లం	" " ౨౬.	౩	
మణుగు ౧౨ సే.			
కొబ్బెరనూనె	"	౫	౦ ౦
కుసుమనూనె	"	౫	౦ ౦
నువ్వులనూనె	"	౪	౬ ౦
వేరుశెనగనూనె	"	౪	౦ ౦
కిరోసిన్ (గ్యాస్) డబ్బా ౧కి ౪-౧౨-౦			
నెయ్యి మణుగు ౪౦ సేర్లు			
విదురు నెయ్యి	" ౬౫	౦	౦
తెలంగాణా	" ౪౫	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౬	౦
దాముదాల బస్తా ౯౹	౧౧	౦	౦
వేరుశెనగ "	౯	౪	౦
పత్తి "	౧౨	౦	౦
బంగారు తులా ౧కి	౭౬	౬౧	
వెండి ౧౦౦ తు	౯౨-౯౨౬		
" తు ౧కి	౦	౧౫	౦
పవరు ౧కి హోలి రూ-౪౯	౯	౦	
మార్కెట్			
పాతుకు తెల్లావు	౧౬	౫	౬
కల్లాయకు హోలీలు	౧౬	౩	౬

ఎక్కువవస్తువుల ధరలు ఇదివరలో సంధికముందు ప్రకటించినట్లే యున్నవి. మారలేదు.

బొంబాయి ధరలు

(శ్రీ బుధ ౧౬ వ తేదీన,

రూ. అ. పై.

(బుధవారి ౧౬ వ తేదీన)

వెండి (తయారు) తులాల ౧౦౦కి	౯౦-౯-౨	
" (వసంబురు వాయిదా) తు.౧౦౦కి	౯౪.౪-౦	
బంగారు (తయారు) తులం ౧కి	౬౪-౦-౦	
" (వసంబురు వా॥) " "	౫౨- ౦ -౦	

గమనిక:-

ధరలు పీరొనంతవరకు సరియైనవిగా ఇవ్వబడుచుండును. అయినను ఏదైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు.

దచ్చి హైస్రాయిగారికి సందేశము

దచ్చిణాఫ్రికాదేశీయుల హైకొరాలు కాజాస్టాక్ ఫోర్ సామ్యూర్ గారిపుడు ఈక్రిందిసందేశమును ... యూరు హైస్ర్యాయి ... ... సి... ఉంచబడియున్నట్లు ఒక వార్తాపత్రికలో ప్రకటితమైనది.

సరాసరి సగం సగం!

ముస్లింలీగువారు ముస్లిములకు అన్ని శాసనసభలలో సరాసరి సగముప్రాతినిధ్యం కోరుతూన్నారు-అనగా నూటికి ౫౦ పాళ్ళు వారికి ప్రత్యేకించవలెను-ఈకోరిక యెట్లున్నదో తెలుపుటకై శ్రీ పెస్సువారు- నావార్పి వాటి సంపాదకీయములో ఎవరాల్దుదీవిలోని జరిగిన ఒకఘట్టమును ఉదహరించినారు-ఎట్లనగా-

ఒకవిధవుతండ్రి తనఆస్తిని తనపుమానుడికిపు రమునకదలి ఇద్దరుకుఅన్నింటిని సరాసరి సగము సగముప్రకారము పంచుకోవలెనని చెప్పి చనిపోయెను-అస్తులన్ని ఆదేవిధంగా తెగగొట్టి పరాపంగాపంచుకొన్నారు- గొర్లమందను పంచుకొందా మనుకున్నారు-అవిరెండుంకేనవి-౫౦గొర్లు ౫౦-౫౦ పకారం పంచుకొన్నారు- ఒకటి మిగిలింది-దాన్ని సరాసరిసగంప్రకారం ఎట్లుపంచుకోవలెను? దాన్ని కోయుటకూడాను-పబీవముగా పంచుకోవలెను - వా రు రా వ లె న ం టే వారుఅని తేవు పెంచుకొన్నారు- ముందు వాభాగంవాడిఅన్నాడు ఒకడు-వెనుకభాగం నాది అన్నాడుఇంకొకడు- ముందుభాగంవాడు తనభాగాన బొమ్మునకత్తిరించుకొన్నాడు-వెనుకభాగం వాడుఅట్లేఉంచినాడు- చలికాలంవచ్చింది-ఒక నాడు గొర్రెనుఎవరికదలేదు- ఇద్దరున్నూ దాన్ని తెవికి దానికిబయట చేరినారు-వెనుక గా వెనుక గా అదిఒక గుంతలోపడి నిల్చియుండింది.

ఇదినీతప్పే- నీవుకున్నికత్తిరించినావు- అందు చేతగొర్రె చలికినిల్చివచ్చింది- అని బొమ్ముభాగం వాడన్నాడు.

అన్నయ్యా, నాతప్పుకాదు నీతప్పేఅనిఅన్నాడు బోడి భాగంవాడు.

ఎట్లాగు? చెప్పుచూతాము!

చెప్తానిను- నాభాగంకున్ని నేనుకత్తిరించినాను-నీవున్నూ అట్లేచేయరాదా? నన్ను తెక్కరించవలెనని నీవుకున్నికత్తిరించకపోతివి-పాపం ఏమి రుగనియీగొర్రె యీగుంతలపడ్డపాపంగ మాలిప్పింది-నీభాగంబకుకైంది- దుముకేఅప్పుడు అభారం తోఅది యీగుంతలోమాలబనింది- ఇంకేముంది-చేవుమంటూ నుటుక్కు-మంది-ఇదిగో ఈకారణంచేత నాకైనన‌ష్టాన్ని నీకేకట్టించియిగ్యవలెను- తెలిసిందా!

అంతలిసింది-కోర్టుకోఅంతా తెలుస్తుందిలే-ఇంకేముంది-తలాఒక బారిష్టరును ఏర్పాటుచేసినారు-ఈగొర్రెను ఉన్నికలంప్రమాదము జరగకముందు వాళ్ళ పశువుల డాక్టర్లనుపిలిపించి సాక్ష్యంతీసుకొన్నారు-ఈగుంతిలోపడితే గొర్రె చాకఅదా అని ఇంజనీయర్లను పిలిపించి సాక్ష్యాలిప్పించినారు-ఈవ్యవహారం తీర్పుఅయ్యేందికి గాను ఇద్దరిగొర్ల గుంపులు - మ్మకమైనవి- తండ్రియుద్విపోయిన ఆస్తిని ఇద్దరున్నూఅమ్ముకొన్నారు, ఏమైనాసరే కేసులో గెలవవలెను నేనే గెలిచితీరుతానుఅనే పట్టుదలమాత్రము వారికితగ్గలేదు- జడ్జిగారితీర్పు కొరకుముందే యుద్ధమున్నూ దీవాలా తీసినారు.

ఇట్లేఅవుతుంది- సరాసరి సగంపంచాయితీ అన్నీ! భారతదేశములో అందరునుచక్కే అప్పుడు అతీతులుకుల కోరినప్రకారంపంచుకోవచ్చును-వాటినిలెక్కచొప్పున పూడ్చిపెట్టవచ్చును- లేదా కాల్చవచ్చును-కాని బ్రతికినవారికిది పనికిరాదు-ఉద్యోగాలలో సగం, ప్రాతినిధ్యంలో సగంఅని అంటే గొర్రెనుపంచుకొన్న పరిణామమే కలుగుతుంది"

— —

ముస్లింలీగు పక్షమున అమెరీగారి వకాలత్

— —

బ్రిటిషుకామన్సుసభలో మార్చి ౧౨వ తేదిన లేబర్‌పార్టీ సభ్యుడైన సోరెన్సన్‌గారు భారతదేశపు స్టేటుసెక్రెటరీ అగు అమెరిని ఈక్రిందిప్రశ్న అడిగిరి:- "భారతదేశములోని ముసల్మానులందరి తరఫున మాట్లాడుహక్కు ముస్లిం లీగువారిదని జిన్నాగారుచేయువాదన సరియైనదికాదనుచును, భారతదేశానికి స్వాతంత్ర్యము కావలెనని కోరుచున్న ౪౫౦ లక్షలమంది ముసల్మానులకు తాము ప్రతినిధులమనుచును, ఢిల్లీలో జరిగిన అఖిలభారత మొమిను మహాసభవారు చేసినప్రకటనను, ఆమహాసభ అధ్యక్షుడును ఉపాధ్యక్షుడును చేసిన ప్రకటనలను మీరు పరిశీలించినారా? బెంగాలు ప్రధానమంత్రి ఫజ్లుల్‌హకుగారు, సింధు ప్రధానమంత్రి అల్లాబక్సుగారుకూడ యీధోరణిలో నేచేసిన ప్రకటనలను మీరు గమనించితిరా? ముసల్మానుల అభిప్రాయమునుగురించి జరిగిన యీప్రకటనలపై మీరు ఏదైనప్రకటనచేసెదరా?" విల్ఫ్రెడ్ పేన్ గారుకూడ ఇదేధోరణిలో ప్రశ్నవేసిరి ఈప్రశ్నలకు అమెరీగారు జవాబుచెప్పిరి:- "పైజెప్పిన ధోరణినిసూచించు టెలిగ్రాముమ అఖిల భారత మొమిన్ మహాసభ అధ్యక్షుడు నాకు పంపించినాడు మహాసభవారు ముసల్మానులలోని మొమిన్ సంఘము తరఫున తాము ప్రతినిధులమని చెప్పుచున్నారు. మొమిన్ ముసల్మానులనగా ముఖ్యముగా నేతపనిచేసే ముసల్మానులు వ్యవసాయపు కూలిపనిచేసెడిముసల్మానులు అన్న మాట. వీరిసంఖ్య 40 లక్షలమందినుండి 60 లక్షలవరకు వుండునుగాని 450 లక్షలుకాదు. చాలమంది మొమిన్ ముసల్మానులు, ముస్లిం లీగులో వున్నారు. అల్లాబక్సుగారి అధ్యక్షతనుజరిగిన అఖిలభారత ఆజద్ ముస్లింసమావేశపుబోర్డువారు ఫిబ్రవరి మాసాంతములో చేసిన తీర్మానాలప్రతిని కూడ నేనుచూసితిని. ఫజ్లుల్‌హక్‌గారు దీనిలో పాల్గొన్నట్లు తెలిసినది. 1940 సంవత్సరానికి పూర్వపు సమావేశముకన్న యీమహాసభ కాంగ్రెసుతో సంబంధంగలముస్లిముల బలమును ఎక్కువగా కలిగియున్నది, జిన్నాగారి నాయకత్వమును ముసల్మానులందరు అంగీకరించుటలేదని నేను ఎరుగుదును. ముసల్మాను రాజకీయభావాలను ప్రకటించే ప్రధానసంస్థ ముస్లింలీగుఅనేవిషయాన్ని సందేహించుటకు తగినకారణము ఏమీ నాకు కనపడుటలేదు."

సోరెన్సన్ గారు మరలప్రశ్నిస్తూ మొమిన్‌ముస్లింలసంఖ్య విషయమై విచారణచేసెదరాఅని అడిగిరి.

మొమిన్‌ముస్లిము లసరియైనసంఖ్య 450లక్షలని రూఢిపరిచే టెలిగ్రాములు తమకువచ్చినవనియు, దానినిబట్టి ముస్లిములలో చాలామంది జిన్నాగారి విధానముపట్ల నమ్మకములేని ఎంతమాత్రము లేకుండలేదనే విషయాన్ని గుర్తిస్తారా అనియుకూడ సోరెన్సన్‌గారడిగిరి.

అమెరీగారు జవాబిచ్చుచు అంకెలలో తేడా ఏమీలేదనియు, టెలిగ్రాము తప్పుగావచ్చియుండవచ్చుననియు చెప్పిరి.

— —

ఆంధ్రరాష్ట్రమునకు మహాత్ముడు విముఖుడు కాడు

మహాత్మునితో సర్ విజయాగారి సంభాషణ సారాంశము

ఆంధ్రమహాసభ అధ్యక్షుడగు విజయనగర మహారాజకుమార్ సర్ విజయాగారు మద్రాసు నుంచి వర్ధాకువచ్చి మార్చి 14 తేదీ ఉదయం సేవాగ్రామములో గాంధిమహాత్మునితో సంభాషించిరి. మహాత్మునితో మాటాడిన పిమ్మట సర్ విజయాగారిట్లు "యునైటెడ్ ప్రెస్" ప్రతినిధితో చెప్పిరి— "ఆంధ్రరాష్ట్రస్థాపన విషయములో గాంధిమహాత్ముడు చాలా అనుకూలముగా మాటాడెను. కాంగ్రెసుమహాసభలో యీ ఉద్యమము నుకల్పించినది తానేనని గాంధిమహాత్ముడు చెప్పెను— ఆంధ్రోద్యమమును గూర్చిన కొన్ని గ్రంథములను తనకు పంపించిన యెడల, ఆ ప్రశ్నలకు సమాధానమును "హరిజన్" పత్రికలో తాను ప్రకటింతునని చెప్పెను— దురభిప్రాయములను సంశయములను తొలగించుటకై "హరిజన్" పత్రికలో మహాత్ముడొక దీర్ఘమైన వ్యాసము ప్రకటన చేస్తాననెను— ఆంధ్రులంతా ఈ విషయమున సంపూర్ణమైన గౌరవ దరఖాస్తులను పంపినవారైన అయినను కొన్ని ప్రశ్నలను పంపించెదను" చర్చిలుగారి ప్రకటనను గూర్చి మీ అభిప్రాయమేమిటని గాంధిమహాత్ముని సర్ విజయాగారు ప్రశ్నించగా, దానిమీద మాటాడకపోయినట్లుగా, చర్చిలుగారి ప్రకటనవల్ల వ్యవహారమంతయు విషమించునని గాంధిమహాత్ముడు చెప్పెను.

సంస్థానాలమంత్రులసమితి సమావేశము

ఢిల్లీలో మార్చి 12వ తేదీన దేశీయసంస్థానామంత్రుల సమితిసమావేశము జరిగెను. అధ్యక్షుడు హైదరీగారి మరణమునకు సంతాపము తెలియజేయుచు తీర్మానము చేసిరి. దేశ యుద్ధపరిస్థితులవల్లను, రాజకీయపరిస్థితులవల్లను సంస్థానములకు ఏర్పడుపరిస్థితులను సభలో చర్చించుటయైనది— నావలరహదారీయున్న, రస్తాలరహదారీయున్న, విమానరహదారీయున్న, రైల్వేల రహదారీయున్న వివిధసంస్థానాలమధ్య ఏకీభావము ఉండవలయునో ఆవిషయములగూర్చియు రైల్వేశాసనమునకు సంబంధించిన సవరణలను గూర్చియు సమావేశంలో చర్చించిరి— బ్రిటిషిండియాలోని ఆదాయపుపన్ను చట్టమును గూర్చియు చర్చించిరి నరేంద్రమండలియొక్క స్థాయిసంఘమునకు పై చెప్పినవిషయములలో వారు చేసిన నిర్ణయములు నివేదింపబడెను.

ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము

"చిలీపట్నం రేవును, కొన్ని సరిహద్దు భాగాలను తమసంస్థానంలోకి మార్చుకొనుటకు నిజాం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లుగా పత్రికల ప్రకటనలు తెలుపుతున్నవి. ఈవిషయాలను కమిటీవారు వ్యాకులతోగమనిస్తున్నారు. ఏయనిమిత్తమైనా సరే నిజాం ప్రభుత్వానికి బ్రిటిషు ఆంధ్రప్రాంతంలో ఏభాగాన్నైనా నిమార్చినట్లయితే అది ఆంధ్రప్రయోజనాలకు చాలా నష్టం కనుక ఆంధ్రప్రాంతాలను నిజాం ప్రభుత్వానికి మార్పుచేయకూడదు. ఆంధ్రప్రాంతాలను నిజాం ప్రభుత్వానికి మార్చే ప్రయత్నం జరుగుతున్నట్లయితే, ఈప్రయత్నాన్ని ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించవలెను. ప్రభుత్వంఎప్పుడయినా ఆంధ్రప్రాంతాలను నిజాముకు మార్పు చేసినచో ప్రభుత్వం చాలా తీవ్రపరిస్థితులను ఎదుర్కొనవలసివస్తుందని ఈ కమిటీవారు హెచ్చరిస్తున్నారు" అని ఒకతీర్మానము మార్చి నెల 9 తేదీ సాయంకాలము బెజవాడలో జరిగిన ఆంధ్రమహాసభవారి కార్యనిర్వాహకవర్గసభలో ఆమోదించబడినది.

మహాసభాధ్యక్షులు సర్ విజయాగారు కాశీనుండి ప్రత్యేకముగావిచ్చేసి సభాధ్యక్షత వహించిరి. ఇంకా ఈ క్రింది తీర్మానములు కూడా సమావేశంలో ఆమోదించబడినవి.

"కేంద్రమందును, రాష్ట్రములందును ప్రజాప్రభుత్వము ఏర్పడుసందర్భమున విశాఖపట్టణములో జరిగిన ఆంధ్రమహాసభలో ఏకగ్రీవముగా అంగీకరించబడిన రెండవతీర్మానమును అనుసరించి శాసనసభాసభ్యులును, ప్రభుత్వమును వెంటనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రస్థాపనకవలయు అన్ని పనులను గావించవలెను"

"యమ్ అండ్ యస్ యమ్ రైల్వేలోనిఉన్నతోద్యోగములందు ఆంధ్రులు అల్పసంఖ్యను గురించి సదరు రైల్వే ఏజంటు గారితో సంప్రదించుటకు అధ్యక్షునికోరిరి"

భారతజాతీయ రక్షణ సమితిలో ఆంధ్రులకెటిస్థానము లేకుండుట శోచనీయమగుటచే ఈలోపమును వెంటనే పూర్తి చేయుటకు ప్రభుత్వమువారిని ఈసభవారు కోరిరి.

కుక్క పిల్లకు తొండము, నెత్తిన కొమ్ము

రాజమండ్రి మార్చి 13—

ఈగ్రామములో ఒక కుక్క—కు రెండు పిల్లలు పుట్టినవి వాటిలో—ఒకటి—ఆడది— అందులో ఒక అడ్డ కుక్క—పిల్లకు తొండమున్నూ నెత్తిమీద ఒక కొమ్మున్నూ ఉన్నవి—యీవింతను చూచుటకు అనేకమంది ప్రజలు వస్తూ యున్నారు— తల్లిపిల్ల క్షేమముగా నే యున్నవి —(ఆంధ్రపత్రిక)

Golkonda Patrika

Volu 16 — No 87 | *Published on every Monday and Thursday — Hyderabad Dn* | 2౮—3—1942

హైద్రాబాదు ప్రధానామాత్యుల ఉపన్యాసము

హైద్రాబాదు శాసనసభలో

[illegible] హైద్రాబాదు ప్రధానామాత్యులుగారు [illegible] శాసనసభను ప్రారంభించు సందర్భములో మహోపన్యాసము గావించిరి. ఈసందర్భమునకు [illegible] శాసనసభ [illegible] అలంకరింపబడియుండెను [illegible] సభ్యులున్నూ సభనలంకరించిరి. నగర ముఖ్యులును [illegible] ప్రత్యేకముగా ఆహ్వానించి యుండిరి. ఆరంభములో శాసనసభాకార్యదర్శిగారగు [illegible] బహద్దరుగారు మాట్లాడుచు ఈశాసనసభలో పూర్వ మహామాత్యులైన సర్ [illegible] గారి యొక్కయు సర్ [illegible] హైదరీగారియొక్కయు పటములను [illegible] చేయవలెనని నవాబుగారిని కోరిరి.

తర్వాత నవాబ్ ప్రధానామాత్యులుగారు [illegible] ఈక్రిందివిధముగా ఉపన్యసించిరి.

"[illegible] ఇంగ్లాండు [illegible] యుద్ధము [illegible] ప్రమాదమున్నదని [illegible]

[illegible]

మాతృభాషా దినము

రాష్ట్రమంతటను చేయవలెను

హైద్రాబాదు ప్రజావిద్యామహాసభవారు ఈ క్రిందివిధముగా ప్రకటించుచున్నారు.

స్థాయిసంఘమువారి నిర్ణయముప్రకారము [illegible] మార్చి [illegible] తేదీ [illegible] వారము నాడు హైద్రాబాదురాష్ట్రమంతటను "మాతృభాషాదినము"ను సాగించవలెను. ఆనాటిసభలో ఈక్రింద కనపరచబడిన తీర్మానములను చేయవలెను.

[illegible] నియమాల ప్రకారము సభ చేయవలెను. తీర్మానములను [illegible] ప్రధానమంత్రిగారికిని [illegible] పంపవలెను [illegible] హైద్రాబాదు [illegible]

[illegible]

లో హైద్రాబాదు [illegible] నున్నా [illegible] చున్నాము"—

... ...

ప్రధానామాత్యుల ఉపన్యాస [illegible] తర్వాత [illegible] అధ్యక్షతవహించి శాసనసభాచర్యను నడిపించిరి. హైద్రాబాదు [illegible] కొన్ని [illegible] తెలుపుటకై [illegible] జరుగుచున్నవి.

గాంధిమహాత్మునికి క్రిప్సును ఒకేపిల్పు

"సర్ స్టాఫర్డ్ క్రిప్సు గారును, [illegible]

[illegible]

సికింద్రాబాదు ఆంధ్రకమిటీ

యుద్ధపుహడావుడినిగురించితీర్మానములు

[illegible] సికింద్రాబాదు; [illegible] తేదీ [౧౫-౩-౪౨] ఆదివారమునాడు సికింద్రాబాదు ఆంధ్రకమిటీ ప్రాథమికసభ్యుల సమావేశమై దిగువవిధముగా నూతన కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనిరి:—

౧ అధ్యక్షుడు: [illegible] రామయ్య గారు.

౨ ఉపాధ్యక్షుడు: [illegible] మూర్తి గారు.

౩ కార్యదర్శి: [illegible] గారు.

౪. సహకార్యదర్శి: [illegible] స్వామి గారు

౫ [illegible] స్వామి గారు

మరికొందరు కార్యనిర్వాహకసభ్యులు ఎన్నుకొనబడిరి. తరువాత నొక [illegible] ఎన్నుకొనబడిరి. [illegible] తీర్మానము [illegible] తీర్మానింపబడెను:—

యుద్ధభీతి—పౌరరక్షణము

"[illegible]

[illegible]

[illegible] వారు కోరుచున్నారు."

న్యూతియేటర్సు వారి అత్యద్భుతచిత్రం

★

28 మార్చి 1942 శనివారం నుండి

★

డాక్టర్

భారతదేవి ఆహీన్ చౌదరి పంకజమల్లిక్ జ్యోతిప్రకాష్ మీనా మొదలగువారు నటించారు

నేటిరాత్రి సంగం

నిషాత్ సినిమా

(పూర్వపు సెంట్రల్ లో)

డాక్టర్

న్యూథియేటర్ వారిచే [illegible] చేయబడిన డాక్టర్ అనేటాకీ [illegible] నిషాత్ టాకీలో ప్రదర్శింపనున్నారు. [illegible]

[illegible]

పొరపాటు

చాలాకుంది స్వలాభము కొరకై ప్రఖ్యాతివహించిన మా ట్రేడ్ మార్కును నకలుచేసి, మాతో సంబంధమున్నట్లుగా నటించుచు, ప్రజలను మోసము చేయుచున్నారు. రాయల్ అప్తిషియన్ అగు డా॥ హెచ్. యం. సుల్తాన్ వారి ప్రఖ్యాతివహించిన సులోచనముల కార్ఖానాయు విద్యుత్ చికిత్సప్రదర్శనశాలయు సెంట్రల్ బ్యాంకువద్ద పూర్వము స్థాపింపబడిన ప్రదేశమునందే యున్నది. ఇతరస్థలములలో దీనిశాఖలుగాని, ఏజంట్లుగాని ఏమియు లేవు. కనుక ఎవరైన మోసముచేయదలచిన జాగ్రత్త. వృథా వ్యయముచేసి మీనేత్రములనుచెడగొట్టుకొనకుడు. మా కంపెనీనుండి లాభము పొందుడు.

ఈ కంపెనీ లో నేత్రపరీక్షకుడును [illegible] రాష్ట్ర [illegible]యునగు,

డా॥ యస్. యం. సులేమాన్ గారు

[illegible] చాకచక్యముతోను నేర్పుతోను పనిచేయుదురు.

డా, హెచ్. యం సుల్తాన్

సెంట్రల్ బ్యాంకువద్ద

హైద్రాబాదు దక్కన్ ఫోన్ న॥3119

Rao & Bros.

ఉద్యోగములేనివారికి ఉద్యోగము

దవాఖానాలో గాని, ఉద్యోగములు [illegible] రూపాయలవి ఉన్నవి [illegible] పైన సరకులు అమ్ముటకు [illegible] ౧౦౦ రూ. జమానత్

మేనేజర్

దవాఖాన సాఠరి

[illegible] మండి

హైద్రాబాదు దక్కన్

Rao & Brothers.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B. L